RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 344 - పేజీలు : 10- వెల : రూ : 3- శనివారం 4 , మే 2024

## హై లైట్స్

ఎన్నికల వేళ తీన్మార్ మల్లన్న సంచలన నిర్ణయం..

### తన ఆస్తులన్నీ ప్రభుత్వానికే..!




హైదరాబాద్ -వాస్తవ తెలంగాణ :తెలంగాణలో ఎన్నికల జాతర నడుస్తోంది. ప్రస్తుతం లోక్ సభ ఎన్నికల జోరు నడుస్తుండగా.. ఈ క్రమంలోనే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కూడా నోటిఫికేషన్ విడుదలైంది. అయితే.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దిగుతున్న తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్.. నేడు నామినేషన్ వేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేసిన తీన్మార్ మల్లన్న.. ఆ తర్వాత నిర్వహించిన సభలో సంచలన నిర్ణయం తీసుకున్నారు. గతంలో చెప్పినట్టుగా.. తన కుటుంబానికి ఉన్న కోటిన్నర విలువైన ఆస్తులను ప్రభుత్వానికి అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ మేరకు నామినేషన్ పత్రంతో పాటు తన ఆస్తులను ప్రభుత్వానికి అప్పజెప్తానన్న బాండ్‌ను కూడా వెంట తీసుకొచ్చినట్టు తెలిపారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎప్పుడు సమయం ఇస్తే అప్పుడు వెళ్లి తన ఆస్తి పత్రాలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా అప్పగిస్తానని తీన్మార్ మల్లన్న తెలిపారు. అంతేకాకుండా.. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పైసాకు జవాబుదారిగా ఉంటానని ప్రకటించారు. తాను క్లీన్ రాజకీయాలు చేయాలనే ఆలోచనతో వస్తున్నానని చెప్పుకొచ్చారు. తనలా ఆస్తులు మొత్తం ప్రభుత్వానికి రాసిచ్చి ఎన్నికల్లో నిలబడాలంటూ ప్రత్యర్థులకు మల్లన్న సవాల్ విసిరారు. అలా ఎవరూ నిలబడరన్నారు.

### వృద్ధాప్య పెన్షన్లు, కూటమి మేనిఫెస్టోపై

వైఎస్ భారతి స్పందన..



అమరావతి -వాస్తవ తెలంగాణ : పులివెందులలో సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతి ప్రతిరోజూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. ప్రత్యేకించి మహిళలను ఆకట్టుకునే పనిలో ఉన్నారామె. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల బాధలు తెలుసుకుంటున్నారు. పెన్షనర్ల అవస్థలు మళ్లీ జగన్ వస్తేనే తగ్గుతాయంటున్నారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సీఎం జగన్ రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తూ దూసుకుపోతున్నారు. ప్రతి రోజు మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. తనపాలనపై ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. అయితే ఈ క్రమంలోనే పులివెందుల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం వైఎస్ జగన్?కు మద్దతుగా నిలిచారు వైఎస్ భారతి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సీఎం జగన్ ప్రచారం నిర్వహిస్తుంటే.. తన సొంత నియోజకవర్గం పులివెందులలో మాత్రం సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈమె ప్రచారానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని చెబుతున్నారు. ఈ క్రమంలోనే పెన్షనర్లపై స్పందించారు అమె. వృద్ధులు పెన్షన్లు తీసుకోవడంలో నేటికీ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో చంద్రబాబుకు సంబంధించిన వాళ్లు ఈసీకి లేఖలు రాయడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందని.. చాలా దారుణమన్నారు. మే నుంచి బ్యాంకుల్లో పెన్షన్ డబ్బులు జమ చేసేలా ఆదేశాలు జారీచేసినప్పటికీ బ్యాంకుల వరకు వృద్ధులు వెళ్లి తీసుకోవడంలో అనేక అవస్థలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అలాగే మేనిఫెస్టోపై కూడా స్పందించారు. సీఎం జగన్ ప్రస్తుతం ఇచ్చే రూ. 3000 పెన్షన్ కాస్త రూ. 3500 చేస్తామన్నారు.

**అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి**



# తెలంగాణ ప్రజలకు ప్రత్యేక హామీలు




హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం, హైదరాబాదులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ , హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి పక్కనుంచి రాపిడ్ (వేగవంతమైన) రైల్వే వ్యవస్థ, మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు.ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం ఆంధ్రాలో విలీనం అయిన ఐదు గ్రామాలు అయినా ఏటపాక, గుండాల, పురుషోత్తం పట్నం, కన్నెగూడెం, పిచుకలపాడులు తిరిగి తెలంగాణలో విలీనం.హైదరాబాద్ మహానగరానికి బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ ప్రాజెక్ట్ పునఃప్రారంభం.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హెూదానూతన ఎయిర్ పోర్టుల ఏర్పాటునీతి ఆయోగ్ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాదులో ఏర్పాటురామగుండం- మణుగూరు నూతన రైల్వే లైన్

5

# రాయ్‌బరేలి బరిలో రాహుల్..



రాయ్‌బరేలి -వాస్తవ తెలంగాణ : యూపీలోని రాయ్‌బరేలి, అమేథి నియోజకవర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన అనంతరం పార్టీ నిర్ణయాన్ని సీనియర్ నేత జైరాం రమేష్ సమర్థించారు. రాయ్‌బరేలి నుంచి రాహుల్ గాంధీని బరిలోకి దింపడం బీజేపీ ఆ పార్టీ మద్దతుదారులకు షాక్‌కు గురిచేసిందని వ్యాఖ్యానించారు.రాయ్‌బరేలి నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తారనే వార్తలపై ఎంతో మందికి ఎన్నో అభిప్రాయాలున్నాయని, రాజకీయాల్లో, చెస్‌లో ఆయన ఎంతో అనుభవమున్న ఆటగాడని మరవరాదని జైరాం రమేష్ అన్నారు. విస్తృత చర్చ అనంతరం భారీ వ్యూహం, ఎత్తుగడల్లో భాగంగా పార్టీ నాయకత్వం ఈ నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఈ నిర్ణయం బీజేపీ సహా దాని మద్దతుదారులను వణికిస్తోందని జైరాం రమేష్ ట్వీట్ చేశారు.కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను ఉద్దేశిస్తూ అపర చాణుక్యుడిగా చెప్పుకునే బీజేపీ నేతకు ఇప్పుడెలా స్పందించాలో తెలియడం లేదని అన్నారు. రాయ్‌బరేలి చాలాకాలంగా ఇందిరా గాంధీ, సోనియా గాంధీల స్థానం మాత్రమే కాదని, ఇది వారసత్వం కాదని, ఇది బాధ్యత అని జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. గాంధీ కుటుంబానికి అమేథి-రాయ్‌బరేలి మాత్రమే కాదని, ఉత్తరాది నుంచి దక్షిణాది వరకూ దేశమంతా కాంగ్రెస్‌కు పట్టుందని పేర్కొన్నారు.

### గెలుపు కోసం అభ్యర్థుల ప్రచారం..

### వాళ్ల కోసం జగన్ ప్రచారం

# వైసీపీ త్రిశూల వ్యూహం..



అమరావతి - వాస్తవ తెలంగాణ :రెండోసారి అధికారమే లక్ష్యంగా అధికార పార్టీ వైసీపీ దూకుడుగా వెళ్తోంది. అభ్యర్థులు తమ గెలుపు కోసం వాళ్లు కష్టపడుతున్నారు. వాళ్లను గెలిపించడం కోసం అధినేత, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కష్టపడుతున్నారు. జగన్ కోసం తాము సైతం అంటూ కొత్తగా వీళ్లు రంగంలోకి దిగారు. వైసీపీ కోసం విదేశాల నుంచి రెక్కలు కట్టుకుని వాలారు. త్రిశూల వ్యూహంతో ముందుకు సాగుతోంది వైసీపీ. అసలేంటి ఈ త్రిశూల వ్యూహం?లోకల్‌గా తమ గెలుపు కోసం వైసీపీ అభ్యర్థుల ప్రచారం. వాళ్ల గెలుపు కోసం సిద్ధం అంటూ జగన్ ప్రచారం. జగన్ కోసం తామంతా సిద్ధం అంటూ ఎన్నారైల ప్రచారం. ఏపీ ఎన్నికల్లో గెలుపు కోసం వైసీపీ అభ్యర్థులు కష్టపడుతుంటే, వాళ్లను గెలిపించడం కోసం కాలికి బలపం కట్టుకుని రాష్ట్రమంతటా సుడిగాలి ప్రచారం చేస్తున్నారు సీఎం జగన్. మొదట సిద్ధం, తర్వాత మేమంతా సిద్ధం అంటూ సభలు, బస్సు యాత్రలతో ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు జగన్. తాజాగా దేశవిదేశాల నుంచి వచ్చిన ఎన్నారైలు,

5

# ప్రజా సమస్యలు కాంగ్రెస్,

### జేఎంఎం నేతలకు పట్టవు.. మోదీ



జార?ండ్ -వాస్తవ తెలంగాణ : అవినీతి, కుంభకోణాల్లో పట్టుబడినా కాంగ్రెస్, జేఎంఎం నేతలు నిగ్గులేకుండా ప్రజల ముందుకొస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వారు ఏం ముఖం పెట్టుకుని మీ ముందుకొస్తున్నారని ఆయన ప్రశ్నించారు.ప్రధాని మోదీ శుక్రవారం జార?ండ్‌లోని సింగ్భుమ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజా సమస్యలు కాంగ్రెస్, జేఎంఎం నేతలకు పట్టవని అన్నారు. వారు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఎందుకు తహతహలాడుతున్నారని మీరు అనుకుంటున్నారని ప్రశ్నించారు..మీ మేలు కోసం పనిచేసేందుకని మీరు అనుకుంటే పొరపాటని అన్నారు.దేశాన్ని యదేచ్ఛగా దోచుకునేందుకే వారు ఢిల్లీలో కొలువుతీరాలని కోరుకుంటున్నారని విమర్శించారు. 2014కు ముందు వారు దేశానికి చేసిందేమీ లేదని, దేశాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. వారి ప్రభుత్వంలో పట్టపగలే ఆదివాదీలను అంతమొందించారని అన్నారు. ఆదివాసీల్లో నేరస్తుల పట్ల భయాన్ని కల్పించాలని వారు కోరుకున్నారని చెప్పారు.

# కాంగ్రెస్ కంచుకోటలో 21 ఏళ్ల

### తర్వాత అమేథి బరిలో గాంధీయేతరులు



డిల్లీ - వాస్తవ తెలంగాణ :కాంగ్రెస్ కంచుకోటలు అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథి, రాయ్‌బరేలి స్థానాల నుంచి పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులపై కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ఆ రెండు లోక్‌సభ నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ తాజాగా అభ్యర్థులను ప్రకటించింది. ఎవరూ ఊహించని విధంగా.. ఆ పార్టీ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీని రాయ్‌బరేలీ స్థానం నుంచి హస్తం పార్టీ బరిలోకి దింపింది. ఇక కాంగ్రెస్‌కు కంచుకోటగా భావించే అమేథి నియోజకవర్గం నుంచి గాంధీ కుటుంబ విధేయుడు కిశోరీ లాల్ శర్మను రంగంలోకి దించింది.అమేథి లోక్‌సభ స్థానం గాంధీ కుటుంబానికి కంచుకోట అన్న విషయం తెలిసిందే. దాదాపు రెండు దశాబ్దాలుగా ఈ స్థానానికి గాంధీ కుటుంబ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తూ వస్తున్నారు. తాజాగా 26 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత అక్కడ గాంధీయేతరులకు హస్తం పార్టీ అవకాశం కల్పించడం ఇప్పుడు రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోంది. 1980లో తొలిసారి అమేథి స్థానాన్ని గాంధీ కుటుంబం గెలుచుకుంది. సంజయ్ గాంధీ ఈ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. అయితే ఆ తర్వాత 1981లో ఆయన మరణించారు. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో సంజయ్ గాంధీ సోదరుడు రాజీవ్ గాంధీ పోటీ చేసి గెలుపొందారు. ఇక అప్పటి నుంచి 1991 వరకూ ఆ స్థానంలో రాజీవ్ గాంధీ కొనసాగారు. 1991లో ఆయన మరణించిన తర్వాత అమేథి స్థానానికి జరిగిన ఉప ఎన్నికకు హస్తం పార్టీ సతీశ్ శర్మను బరిలోకి దింపి విజయం సాధించింది. ఆ తర్వాత 1996లో జరిగిన ఎన్నికల్లోనూ సతీశ్ శర్మే కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందారు. అయితే, 1998లో కాంగ్రెస్‌కి ఓటు శాతం తగ్గింది. ఆ ఎన్నికల్లో అక్కడ బీజేపీ విజయం సాధించింది. ఆ తర్వాత 1999లో సోనియా గాంధీ అమేథి నుంచే రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ ఎన్నికల్లో అమేథి స్థానాన్ని మళ్లీ కాంగ్రెస్ సొంతం చేసుకుంది.ఇక ఆ తర్వాత 2004లో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీని అమేథి నుంచి తొలిసారి బరిలోకి దింపింది. ఇక అప్పటి నుంచి 2009, 2014 వరకూ రాహుల్ ఆ స్థానాన్ని గెలుచుకున్నారు. అయితే, 2019లో జరిగిన ఎన్నికల్లో మాత్రం బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓటమిపాలయ్యారు. కానీ ఆ ఎన్నికల్లో రాహుల్ అమేథితోపాటు కేరళలోని వాయనాడ్ నుంచీ కూడా పోటీ చేసి గెలుపొందారు. దీంతో అప్పటి నుంచి ఆయన ఎంపీగా కొనసాగుతూ వస్తున్నారు.ఇక ఈ ఎన్నికల్లో కూడా అమేథి నుంచి గాంధీ కుటుంబమే బరిలోకి దిగుతుందని అంతా భావించారు. అదే సమయంలో ప్రియాంక గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేర్లు కూడా వినిపించాయి. అమేథి నుంచి రాహుల్ లేదా ప్రియాంక, రాబర్ట్ వాద్రా

# హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ కోఆర్డినేటర్ గా కృష్ణానంద స్వామి నియామకం



హైదరాబాద్, మే 3 (తెలుగుతేజం ):తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ కు చెందిన ఎస్.కృష్ణానంద స్వామి ను జాతీయ కోఆర్డినేటర్ గా నియమిస్తూ హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కోఆర్డినేటర్ గా నియమితులైన ఎస్.కృష్ణానంద స్వామి పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను జాతీయస్థాయి కోఆర్డినేటర్ గా నియమించినందుకు చైర్మన్ మాధవకు, నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరకొండ సతీష్ కు ధన్యవాదాలు తెలియజేశారు. నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని బాధితులకు న్యాయం చేసే విధంగా పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు. మా హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కృపానంద స్వామి పదవి స్వీకరించిన సందర్భంగా ట్రస్టు సభ్యులు, పలువురు పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తాగునీళ్లు ఇచ్చిన మీకు కృతజ్ఞతతో ఓటేస్తాం -ఏపీ ఫుడ్స్ గుడిసె వాసులు







ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నాచారం, మే 3 (వాస్తవ తెలంగాణ ):ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గ్రేటర్ బారాసా నాయకులు సాయి జన్ శేఖర్ ఆధ్వర్యంలో ఏపీ ఫుడ్స్ గుడిసెల్లో పాదయాత్ర నిర్వహించడం జరిగింది.ఏపీ ఫుడ్డు గుడిసెల్లో ఉన్నవారు ప్రతి ఒక్కరు మా గుడిసె వాసులకు 30 ఏళ్లుగా ఎవరూ కూడా చేయని మంచినీటి సరఫరా చేయించిన నాచారం డివిజన్ కార్పొరేటర్ వెంటే ఉంటామంటూ ప్రతిజ్ఞ చేశారు. మల్కాజ్గిరి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని అందుకు కృతజ్ఞత భావంగా తాము ఓటు వేసి రుణం తీర్చుకుంటామని ఏపీ ఫుడ్స్ గుడిసేవాసులు స్పష్టం చేశారు.

# మల్కాజ్ గిరి అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యం- బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్







రామంతపూర్, మే 3 ( వాస్తవ తెలంగాణ ): పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్ సెగ్మెంట్ ప్రాంతంలోని రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో విజయవంతమైంది. గురువారం రాత్రి నిర్వహించిన రోడ్డు షో లో ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ మొన్నటి ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చిందని, ఆరు గ్యారెంటీలు 66 హామీలు 420 సమస్యలు అన్ని ఉత్తుత్తవేనని ధ్వజమెత్తారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీ అమలు కాలేదని గజమెత్తారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయండి. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారు మీకు ఇచ్చిన హామీలు అమలు చేస్తా అంటున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అది సాధ్యమవుతుందా అని ఈటెల ప్రశ్నించారు.మీరే ఆలోచించండని ప్రజలకు సూచించారు.ఐటీ కారిడార్, ఇండస్ట్రియల్ కారిదార్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, అంతమవుతున్న చెరువులు, సిమెంట్ రోడ్డు, పేదలకు సొంతింటి కల ఇవన్నీ నెరవేర్చే శక్తి అధికారం బిజెపికి మాత్రమే ఉందని తెలిపారు.దేశ ప్రజలంతా మోడీ ప్రధానమంత్రి కావాలి, 400 సీట్లు గెలిపించాలన్న సంకల్పంతో ఉన్నారని స్పష్టం చేశారు. అక్కడ మోడీ ఉంటే ఇక్కడ మీరు నన్ను గెలిపిస్తే ఎవరి మధ్యవర్తిత్వం లేకుండా మల్కాజ్గిరి పార్లమెంటు సెగ్మెంట్లోని సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. నాకు తెలిసింది రెండే విద్యలు.... ఒకటి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం, ప్రజల్ని మోసగించిన వాళ్లపైన పోరాటం చేసే విద్య 14 ఏళ్లుగా నేర్చుకున్న కాని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని ప్రజల సమస్యలు తీర్చి దాంట్లో నేనే ముందుంటా కాబట్టి రామంతపూర్ లో ప్రజలందరూ ఈసారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించి మరొకసారి ధర్మాన్ని, సంప్రదాయాన్ని, స్వేచ్ఛని, అభివృద్ధిని కాపాడుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ రోడ్ షోలో మాజీ ఎమ్మెల్యే లు బేతి సుబాష్ రెడ్డి, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, పార్టీ డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







కాప్రా, మే 3 ( వాస్తవ తెలంగాణ ): లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్ పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరనగర్ కాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు పార్టీ శ్రేణులతో కలిసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. మన అభ్యర్థిని గెలిపించుకుంటే రానున్న రోజుల్లో మన ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, భూపతి అశోక్, సాయి కుమార్, వసంతరావు, బోదాసు రవి, శివాజీ, నవీన్ గౌడ్, పూస రమేష్, కత్తుల రాజ్ కుమార్, మోహన్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, కొయ్యడ జయపాల్, నరహరి, మౌల, అజయ్, కుమార్, చక్రవర్తి, నిసార్ అహ్మద్ గోరి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, మహిళా నాయకులు భూలక్ష్మి, అలివేలు, భారతి, రత్నమాల, లక్ష్మి, లావణ్య, శారద, శ్రీవాణి కొమురమ్మ, వివిధ పార్టీల నాయకులు, కార్మిక నాయకులు, పారిశుధ్య మరియు ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ గెలుపుకై డివిజన్ అధ్యక్షులు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో ప్రచారం





హబ్సిగూడ, మే 3 ( వాస్తవ తెలంగాణ ):పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి, భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో డివిజన్ లోని మహేశ్వరి నగర్ ,గాంధీ గిరిజన బస్తీలో ప్రచారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ దేశ ప్రజలు మరోసారి మోడీని ప్రధానమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు ఇక్కడ ఈటెల రాజేందర్ ను అక్కడ మోదిని గెలిపించేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్ , డివిజన్ లోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు బూత్ ల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరిన టిఆర్ఎస్ సీనియర్ నేతలు, ఉద్యమకారులు- మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్, సుభాష్ రెడ్డి ల ఆధ్వర్యంలో







చిలుకానగర్, మే 3 ( వాస్తవ తెలంగాణ ):చిలుకానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమ కారులు, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ని గెలిపించడం కోసం శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి ల అధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు బిజెపి పార్టీలో చేరిన వారిలో పొన్నెబోయిన సుధాకర్ ముదిరాజ్, ఎక్క ల్ దేవి నర్సింలు ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, ఆనంద్ కుమార్ , సుధాకర్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్, సీనియర్ నాయకులు గోనే అంజయ్య, దేవసాని బాలచందర్, తెలంగాణ సంపత్, పారుపాటి రాంరెడ్డి, వీరారెడ్డి, కావాలి నర్సింహ్మా, దత్తసాయి, సుమన్ నాయక్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ గెలుపు కోసం ప్రచారం చేస్తున్న పట్టణ ప్రధాన కార్యదర్శి కిషోర్

వాస్తవ తెలంగాణ ప్రతినిధి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ గెలుపు కోసం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుదిరి పెంచలయ్య, పట్టణ మైనార్టీ నాయకుడు అలీ భాయ్, తెలుగు యువత అధ్యక్షులు మేడ సాయి ప్రచారంలో పాల్గొన్నారు. పట్టణంలో ఉన్న మైనార్టీ కుటుంబాలను కలిసి రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు పాలన కావాలని వాళ్లకి తెలియపరిచి కరపత్రాలను అందజేశారు. సైకో జగన్ పోవాలి సైకిల్ పాలన రావాలి. అని పట్టణంలో ఉన్న మైనార్టీ కుటుంబాలను కలిశారు. రేపు జరగబోయే శాసనసభ ఎన్నికల్లో ఒక ఓటు సైకిల్ గుర్తుపై వేసి, మరో ఓటు కమలం గుర్తుపై వేసి, నెలవల విజయ్ శ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా బిజెపి జనసేన నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, మే 3 ( వాస్తవ తెలంగాణ ):మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చర్లపల్లి డివిజన్ ఐజి కాలనీ లో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదని విమర్శించారు. స్థానికుడైన రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుంటే ఉప్పల్లో మరింత అభివృద్ధిని సాధించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజలు రాగిడిని ఆశీర్వదించి పార్లమెంటు పంపాలని లక్ష్మారెడ్డి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహేష్ గౌడ్ , డివిజన్ అధ్యక్షులు గిరి బాబు, ప్రధాన కార్యదర్శి సార అనిల్ కుమార్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఎండి ముస్తాక్ ఆధ్వర్యంలో పాత రామంతాపూర్ లో ప్రచారం - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు




రామంతపూర్, మే 3 (తెలుగుతేజం):రామంతాపూర్ డివిజన్ లోని పాత రామంతాపూర్ ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలమేరకు రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకు డివిజన్ అధ్యక్షులు ఎండీ. ముస్తాక్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నీటి మీద రాతలని, బీజేపీ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. మల్కాజ్గిరి ప్రజల బాధలు కష్టాలు తీరాలంటే కార్ గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మా రెడ్డి ని గెల్పించాలని కోరారు. ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తాక్ మాట్లాడుతూ స్థానికుడైన రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుంటే ఉప్పల్ నియోజకవర్గ మరింత పురోభివృద్ధిని సాధించగలరని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డిని గెలిపించిన విధంగానే అత్యధిక మెజార్టీతో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. వెంకటేష్, రవి, ఎండి. సిద్ధిక్, ఎండి. రబ్బానీ, చింటూ, బబ్లు, ఎండి. హనీఫ్, మహేష్, సాయి, శివ, సురేష్, ఆది కిషోర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 25వ డివిజన్ నుండి వైఎస్ఆర్ సీపీలో చేరిన టిడిపి ముఖ్య నాయకులు..



**ఎన్నికలవేళ టీడీపీకి షాక్.. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్ రెడ్డి.**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 25వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ బుజబుజా నెల్లూరు ప్రాంతానికి చెందిన పలువురు టిడిపి ముఖ్య నాయకులు శుక్రవారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరారు. మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు బద్దేపూడి రవీంద్ర ఆధ్వర్యంలో నావూరు హరిబాబు, బండ్ల నరసింహులు, షేక్ నజీర్ భాషా తదితరులు స్వచ్ఛందంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధిని ఆకాంక్షించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన టిడిపి నాయకులను మనస్ఫూర్తిగా అభినందించి వారందరికీ వైసీపీ కండువా కప్పి సాధనంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తమపై నమ్మకం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన ప్రతి ఒక్కరికి గౌరవప్రదమైన ప్రాధాన్యతన ఇవ్వడంతో పాటు సముచితమైన స్థానం కల్పించడం జరుగుతుందని వారందరికీ భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది కలిగిన అండగా ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, 25వ డివిజన్ పరిశీలకులు కోటేశ్వరరెడ్డి 25వ డివిజన్ ఇన్చార్జి నవాబ్ జాన్, జే సి ఎస్ కన్వీనర్ ధారా వంశీ,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





చిలుకానగర్, మే 3 ( వాస్తవ తెలంగాణ ):చిల్కానగర్ డివిజన్లోని వివిధ బూత్ కమిటీల్లో బూత్ కమిటీ సభ్యులతో చిలుకా నగర్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా విస్తృతంగా తిరుగుతూ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ హయాంలో ప్రతి ఒక్కరికి అన్ని రంగాలలో సమన్యాయం చేశారని, అభివృద్ధి సంక్షేమాన్ని జోడద్దుల వలె సమానంగా తీసుకువెళ్లిన ఘనత కేసిఆర్ ని కొనియాడారు. మల్కాజ్గిరి గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని కార్పొరేటర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిర్ధం భాస్కర్ గౌడ్, బన్నల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్ , కోళ్ల రవి, ప్రకాష్, లావణ్య, మైసల్ శ్రీనివాస్, రాహిలమ్మ, బిక్కు, సంతోష్, సికందర్,రహీం తదితరులు పాల్గొన్నారు

# పడమటి నాయుడు పల్లి లో కూటమి ఎన్నికల ప్రచారం సూపర్ సిక్స్ పథకాల పై అవగాహన కార్యక్రమం..




మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): మర్రిపాడు మండల పరిధిలోని పడమటి నాయుడు పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పడచల శ్రీనివాసులు, భాజపా మండల అధ్యక్షులు మస్తాన్ మరియు జనసేన జిల్లా కన్వీనర్ పవన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటా అవగాహన కల్పిస్తున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజామోదంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ అంశాలతో పాటు అనేక అంశాలు మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళా సాధికారత చేకూరే విధంగా ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 ఏళ్ళ నుండి 59 ఏళ్ళ వయసు వరకు ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయల ఆర్థిక సాయం, ఏడాదికి 3 గ్యాస్ సిలండర్లు, పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని ఋణాలు, మహిళలకు స్వయం ఉపాధి కోసం 10 లక్షల వరకు సబ్సిడీ ఋణాలు ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ప్రజలందరూ నెల్లూరు ఎంపీగా వీపీఆర్ ని, ఎమ్మెల్యే గ ఆనం రామనారాయణ రెడ్డి నీ గొప్ప మెజారిటీతో గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.... కలెక్టర్.



నెల్లూరు, మే 3 :(వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకి పెరుగుతున్న దృష్ట్యా కార్మికులు, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వివిధ దుకాణాల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులకు ఎండ తీవ్రతను బట్టి పనివేళలు నిర్ణయించాలని దుకాణాల నిర్వహకులకు సూచించారు. రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ సూచించిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. హెల్త్ చెకప్ లు చేయిస్తూ కార్మికుల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు. అత్యవసర ఐస్ ఫ్యాక్ లు, ఓ ఆర్ ఎస్, ఐ వి ఫ్లూయిడ్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్లు పని ప్రదేశాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు బయటకు రాకుండా ఉండాలన్నారు. ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు ఎండ తీవ్రతలో పనిచేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. పని ప్రదేశాల్లో కార్మికులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా సౌకర్యం కల్పించాలన్నారు. ఎప్పుడూ తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్లినప్పుడు తల తిరుగుట, వాంతులు, అనారోగ్య సమస్యలు ఏర్పడితే వడదెబ్బగా గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు కానీ, నిమ్మరసం గాని, కొబ్బరి నీరు కానీ తాగాలన్నారు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రాకపోతే శీతల వాతావరణం లో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓ ఆర్ ఎస్ కలిపిన నీటిని తరచూ తీసుకోవాలన్నారు. బాలింతలు, చిన్నపిల్లలు, వయోవృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగరాదన్నారు. కార్మికులందరూ ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని పనులు చేసుకోవాలని, ప్రజలందరూ కూడా అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.

# పోలింగ్ అధికారులు అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహించాలి.... నెల్లూరు సిటీ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్





నెల్లూరు, మే 3 : (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):2024 సాధారణ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కమిషనర్ వికాస్ మర్మత్ పోలింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం నెల్లూరు నగరంలోని డికెబ్ల్యు కళాశాలలో ప్రిసిడ్కెంగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడిరగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా తరగతులను కమిషనర్ పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఈవీఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి వుండాలన్నారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా ముందుగానే అన్ని సందేహాలు నివృత్తి చేసుకుని పోలింగ్‌కు సిద్ధం కావాలన్నారు. ఏమైనా సమస్యలుంటే ముందుగానే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జేసీ వెంట జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. తొలుత నెల్లూరు విఆర్ లా కళాశాలలో శిక్షణా తరగతులను డిఆర్వో లవన్న పరిశీలించారు.

# ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ గెలుపు కోసం ప్రచారం చేస్తున్న పట్టణ ప్రధాన కార్యదర్శి కిషోర్



వాస్తవ తెలంగాణ ప్రతినిధి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ గెలుపు కోసం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుదిరి పెంచలయ్య, పట్టణ మైనార్టీ నాయకుడు అలీ భాయ్, తెలుగు యువత అధ్యక్షులు మేడ సాయి ప్రచారంలో పాల్గొన్నారు. పట్టణంలో ఉన్న మైనార్టీ కుటుంబాలను కలిసి రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు పాలన కావాలని వాళ్లకి తెలియపరిచి కరపత్రాలను అందజేశారు. సైకో జగన్ పోవాలి సైకిల్ పాలన రావాలి. అని పట్టణంలో ఉన్న మైనార్టీ కుటుంబాలను కలిశారు. రేపు జరగబోయే శాసనసభ ఎన్నికల్లో ఒక ఓటు సైకిల్ గుర్తుపై వేసి, మరో ఓటు కమలం గుర్తుపై వేసి, నెలవల విజయ్ శ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా బిజెపి జనసేన నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్, సంజీవయ్య వెంటే మేమంతా



**సంజీవయ్య గెలుపు కోసం రాజకీయ దురంధరుడు వేనాటి రామచంద్రారెడ్డి ప్రచారం**

వాస్తవ తెలంగాణ ప్రతినిధి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ముచ్చటగా మూడోసారి గెలవాలని రాజకీయ దురంధరుడు వేనాటి రామచంద్రారెడ్డి సూళ్లూరుపేట పట్టణ పురవీధుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. వేనాటి రామచంద్రారెడ్డి సూళ్లూరుపేట పట్టణంలో ప్రతి అంగడి ప్రతి వ్యక్తిని అక్కాచెల్లెమ్మని కలిసి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను గెలిపించుకోవాలని తమ అమూల్యమైన ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని, అభ్యర్థించారు. ఒక ఓటు మరొక ఓటు వేసి కిలివేటి సంజీవయ్యను అఖండ మెజారిటీతో గెలిపించాలని సూళ్లూరుపేట పట్టణ అభ్యర్థించారు. జగన్ ఒక విజన్ ఉన్న నాయకుడని జగన్ ద్వారానే రాష్ట్రం ముందుకు వెళుతుందని, జగన్ పరిపాలన మనకు అవసరమని ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓట్లను కిలివేటి సంజీవయ్యను గెలిపించుకోవాలని అభ్యర్థించారు. ఆయన వెంట సూళ్లూరుపేట పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, వేనాటి అభిమానులు,భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులతో కాకర్ల ఆత్మీయ సమావేశం..!

## ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తా. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..!



ఉదయగిరి మే 3 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండలం మరియు పట్టణంలోని ఆర్యవైశ్యులతో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు ఆసక్తికర అంశాలను చర్చించారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే గూడూరు వెంకటేశ్వరరావుకు సముషిత స్థానం కల్పిస్తానని కాకర్ల హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆర్యవైశ్యుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తామన్నారు. వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆర్యవైశ్యులతో చిన్నప్పటినుండి మంచి సంబంధాలు కలిగి వారితో స్నేహంగా మెలిగిన నాకు ఆర్య వైశ్యులు అంటే ప్రత్యేక గౌరవం అని కాకర్ల తెలిపారు. ఎన్నికల తర్వాత నిర్దిష్ట ప్రణాళికతో ఉదయగిరి అభివృద్ధికి నాంది పలకనున్నట్లు ఆయన తెలిపారు. పాత శకం ముగిసిందని కొత్త శకం రాబోతుందని ఉదయగిరి రూపు రేఖలు మారుస్తానన్నారు. ఉదయగిరి కేంద్రంగా నర్సింగ్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. మేధావులు పరిపాలన సాగిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అటువంటి మేధాశక్తి ఉన్న నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలిపారు. కనుక మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి అఖండ విజయం అందించాలని కాకర్ల సురేష్ కోరారు.

# ఉదయగిరి నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్ గా మారుస్తా..!



**ఉదయగిరిని పర్యాటక కేంద్రంగా రూపు దిద్దుతా..!**
**ప్రతి 50 గడపలు ఉన్న గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తా..!**
**సాగునీరుపై ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయాన్ని పండగ చేస్తా..!**
**పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమంలో వరాలిచ్చిన ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..!**

ఉదయగిరి మే 5 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించి పారిశ్రామిక హబ్ గా మారుస్తానని, అదేవిధంగా ఉదయగిరి కోటను, సిద్దేశ్వరం, శ్రీ వెంగమాంబ టెంపుల్, గండిపాలెం రిజర్వాయర్ ను పర్యాటక కేంద్రంగా మార్చి ఉద్యోగాలు సృష్టిస్తానని, ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఉదయగిరి మండలం కేంద్రంలో శుక్రవారం పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమాన్ని టిడిపి మండల నాయకత్వం , పట్టణంలోనీ అరుంధతివాడ సినిమా హాల్ సెంటర్ దేవలాల గడ్డ దిలార్ బాయ్ వీధి గొల్లపాలెం కొల్లా వీధి బీసీ కాలనీ ఎస్టీ కాలనీ పూసల కాలనీలలో కాకర్ల సురేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉదయగిరి మాజీ సర్పంచ్ ఎస్ కే రియాజ్ సారథ్యంలో పట్టణవాసులు కాకర్ల సురేష్ గారికి పూల వర్షం కురిపిస్తూ, భారీ ఎత్తున బాణా సంచాలు కాలుస్తూ, బ్యాండ్ మేళం మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక కాకర్ల సురేష్ వెంట నడిచారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సమస్యలతో స్వాగతం పలికిన వారికి అధికారం రాగానే సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రచార రథం పై నుండి కాకర్ల సురేష్ మాట్లాడుతూ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సహకారంతో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామిరెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్ను బోయిన చంచల బాబు యాదవ్ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్ గా మారుస్తానన్నారు. ఉదయగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా 50 గడపలు దాటిన ప్రతి గ్రామంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సౌజన్యంతో మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తానన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతులు రోడ్లు డ్రైనేజీ సమస్య తీరుస్తానన్నారు. ఎన్నో తరాలుగా ఎదురు చూస్తున్న సాగు నీరు పై ప్రత్యేక దృష్టి సారించి సోమశిల మరియు వెలుగొండ ప్రాజెక్టుల నీటిని తీసుకువచ్చి మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాను అన్నారు. పరిపాలన దక్షకుడైన నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆయన మేధాశక్తితో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తారన్నారు. ఆయన విజన్ తోనే ఎంతోమందికి ఉపాధి తో పాటు ఉద్యోగ అవకాశాలు దొరికాయి అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక మైనింగ్ మద్యం డ్రగ్స్ వ్యాపారాలు చేస్తూ వారు కోట్లు ఘటించి ప్రజలను భిక్షాధిపతులు చేశారన్నారు. వైసిపి ప్రభుత్వానికి చమర గీతం పాడవలసిన అవసరం ఉందన్నారు. ప్రత్యర్థి రాజగోపాల్ రెడ్డి ఓటర్లను బెదిరించి ఓట్లు వేయించుకోవాలనిచూస్తున్నారు అన్నారు. అతని పప్పులు ఇక్కడ ఉడకవు అన్నారు. తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని ఎంత దూరమైనా వస్తానన్నారు. జూన్ 4 తర్వాత మేకపాటి రాజగోపాల్ రెడ్డి కనుమరుగవుతారన్నారు. ప్రతి అవ్వ తాతలను ఆడపడుచులను అన్నదమ్ములను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికలలో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామిరెడ్డి తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నుబోయిన చంచల్ బాబు యాదవ్ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మేకపాటి శాంత కుమారి మండల కన్వీనర్ బయన్న గానుగ పెంట ఓబుల్ రెడ్డి మాజీ సర్పంచ్ ఎస్ కే రియాజ్ నల్లి పోగు రాజా నల్లి పోగునరసింహ బొజ్జ నరసింహులు సయ్యద్ సందానీ బొజ్జ శ్రీనివాసులు గడ్డం వెంకటేశ్వర్లు సయ్యద్ సజిల్ ఖాదర్ భాషా సింగనపల్లి సర్దార్ షేక్ చోటాన్ షేక్ యస్థని షేక్ మహబూబ్ బాషా గాజుల బాబు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఏఎస్ పేటను పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తాం విజయసాయిరెడ్డి మేకపాటి లకు ఘనస్వాగతం



విజయసాయి రెడ్డి మేకపాటి సమక్షంలో వైసిపి పార్టీలో చేరికలు

ఏ ఎస్ పేట( వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ )మండల కేంద్రమైన ఏఎస్ పేటలో ఎంతో పేరు ప్రఖ్యాతిగాంచిన దర్గా ఉందని ఏఎస్పేటను పర్యాటక అభివృద్ధి కోసం తాము కృషి చేస్తామని నెల్లూరు వైసీపీ పార్లమెంటు అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిలు పేర్కొన్నారు గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వేణుంబాక విజయసాయిరెడ్డి మేకపాటి విక్రమ్ రెడ్డిలు ఏఎస్ పేటకు వచ్చారు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్ పేట దర్గాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం అనుమసముద్రం గ్రామంలోని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి నివాసంలో నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ మేరకు విజయసాయిరెడ్డి విక్రమ్ రెడ్డిలను కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జడ్పీటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మలు శాలువాలు కప్పి బొకేలతో సత్కరించారు అలాగే మండలంలోని గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి గ్రామాల వారీగా నాయకులను ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డికి పరిచయం చేశారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్ రెడ్డిని, ఎంపీగా తనను అత్యధిక మెజారిటితో గెలిపించేలా అందరం సమిష్టిగా కష్టపడుదామని పేర్కొన్నారు

ఈ సందర్భంగా మండల కన్వీనర్ వందిళ్లపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ పేట దర్గా సెంటర్ కు చెందిన కొంతమంది యువకులు వైఎస్సార్సీపీలో చేరడంతో వారికి విజయసాయిరెడ్డి మేకపాటి విక్రం రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జగనన్న సంక్షేమానికి తోడు మా బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తామని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ఏఎస్ పేట మండల వైసీపీ కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి ఏ ఎస్ పేట మండల జడ్పీటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ఆత్మకూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్ జే సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష పందిపాడు సర్పంచ్ అల్లంపాటి కొండారెడ్డి మండల నాయకులు కాటూరు జనార్దన్ రెడ్డి గూడ భాస్కర్ రెడ్డి సూర శ్రీనివాసులు రెడ్డి హజరతమ్మ వెంకటేశ్వర్లు రెడ్డి కల్లూరు ప్రభాకర్ రెడ్డి జకీర్ ఇలియాజ్ షేక్ షేరాజ్ అలీ షేక్ సంధాని షేక్ రియాజ్ అహ్మద్ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# తూమాటి ఆధ్వర్యంలో చేజర్ల లో ఇంటింట ప్రచారం



చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి)వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చేజర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైశ్య బజార్, తూర్పు వీధి, పడమటి వీధి, దక్షిణపు వీధి ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి కరపత్రాలు వైఎస్ఆర్సిపి మ్యానిఫెస్టో, బ్యాలెట్ నమూనాను ఓటర్లకు అందజేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మేకపాటి విక్రమ్ రెడ్డి, వేణుంబాక విజయసాయిరెడ్డి లను గెలిపించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు అన్ని వాలంటీర్ల ద్వారా సకాలంలో ఇంటికి చేరాలంటే మరల జగనన్న ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలని ఆయన ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గడ్డం మాలకొండారెడ్డి,సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు,యువ నాయుకులు వంశీ కృష్ణరెడ్డి,దిలీప్ కుమార్ రెడ్డి,మస్తాన్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,ఉప సర్పంచ్ పుల్లయ్య,రసూల్,నాయుకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మేకపాటి కుటుంబం పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు మూలే వినయ్ రెడ్డి

ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పై ఆనం వెంకటరమణారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని వైసీపీ నాయకులు తెలిపారు శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పాలన కొనసాగాలంటే వైసీపీకి ఓటు వేయాలన్నారు టిడిపికి ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుంది అన్నారు కానీ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తిరుపతిరెడ్డి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# ఉదయగిరి ఇందిరానగర్ లో వైసిపి ఖాళీ..!



**ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామిరెడ్డిల సమక్షంలో టిడిపిలో చేరిక..!**

ఉదయగిరి మే 5 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ కు చెందిన సుమారు 30 కుటుంబాలు వారు వైసీపీనివీడి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాజీ ఎమ్మెల్యేల మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామి రెడ్డి ల సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కాకర్ల సురేష్ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామిరెడ్డి పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ మన్నేటి వెంకటరెడ్డి లు తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరానగర్ కాలనీలో ఉన్నప్పటికీ మా బాగోగుల గురించి ఇప్పటివరకు ఎవరు పట్టించుకోలేదని కాకర్ల సురేష్ మీద నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. మా సమస్యలు నేరుగా సురేష్ అన్నకు తెలుపుతామని వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే అయిన తర్వాత కృషి చేయాలి అన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు. వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వారుకాకి లక్ష్మీదేవి కాకి రమణయ్య కాకి శివాజీ కాకి సాగర్ కాకి అఖిల కావాటి లక్ష్మీదేవి కావాటీ శ్వేత కావాటి కృష్ణయ్య భోగ్యం నరసింహులు భోగ్యం మమత రాజాల నాగరత్నమ్మ కావాటి కృష్ణయ్య గుజ్జుల నరసమ్మ పిక్కిల సుబ్బమ్మ భోగ్యం లక్ష్మీ కళ్యాణి ఉయ్యాల వెంగమ్మ ఉయ్యాల మహేష్ ఉయ్యాల పెంచలయ్య ఉయ్యాల మల్లేశ్వరి ఉయ్యాల ఆదయ్య మేకల ఆదిలక్ష్మి మేకల పోలయ్య ఉయ్యాల మాధవి ఉయ్యాల పెంచలయ్య తదితరులు ఉన్నారు. తెలుగుదేశం మండల నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న గానుగ పెంట ఓబుల్ రెడ్డి మలిశెట్టి వెంకటేశ్వర్లు గడ్డం వెంకటేశ్వర్లు జల్సా తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# వైసీపీ కరపత్రాలు పంచుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్న గాజుల తాజుద్దీన్



**మచ్చలేని నాయకులు మేకపాటి సోదరులు : అభివృద్ధి ప్రదాత మేకపాటి రాజగోపాల్ రెడ్డి : గాజుల తాజుద్దీన్ :**

ఉదయగిరి మే 3 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: మచ్చలేని నాయకులు మేకపాటి సోదరులని, మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధి చెందాలంటే వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించుకోవాలని ఆ ప్రాంత ప్రజలను శుక్రవారం జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ కోరారు. ఉదయగిరి పట్టణ పరిధిలోని బాలాజీ నగర్, భాషానగర్ తదితర ప్రాంతాలలో వైసిపి అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైసిపి ముద్రించిన కరపత్రాలను అందించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని అంశాలను ఆ ప్రాంత ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. అభివృద్ధి ప్రదాతలు మేకపాటి సోదరులను గెలిపించుకుంటే మెట్ట ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. త్రాగునీరు, సాగునీరు లేక కరువు కాటకాలతో అల్లాడుతున్న ఈ ప్రాంత ప్రజల సమస్యలు వారి ఆధ్వర్యంలో నెరవేరతాయ న్నారు. విద్యా, వైద్యం, సదుపాయాలు కల్పించి తద్వారా యువతీ, యువకుల భవిష్యత్తు మెండుగా ఉంటుం దంటుఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. మే 13వ తేదీ జరుగు ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆ ప్రాంత ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన వెంటవైసిపి కార్యకర్తలు ధర్వేష్ మొవిద్దిన్, కరీం,బాబు, ఖాసింసా తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లకూరు మండలం జీలపాటూరులో నిలవలు విజయశ్రీ ఎన్నికల ప్రచారం:



సూళ్లూరుపేట డివిజన్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: సులూరుపేట నియోజకవర్గం పెళ్లకూరు మండలంలో ఏవీఎస్ నగర్ దొడ్డవారి మిట్ట జోలపాటూరు చిల్లకూరు బొడ్డుపాలెం పెళ్లకూరు గ్రామాలలో విసిరితముగా ప్రచారం నిర్వహించడం జరిగింది ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా నేను లోకల్ అమ్మాయిని ఒక అవకాశం నాకు ఇవ్వాలని ఆమె కోరారు సులూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నేను ఆరు మండలాల్లో పర్యటించి ప్రతి పంచాయతీలో ప్రతి గ్రామానికి వెళ్లి అక్కడ ఏమి సమస్యలు ఉన్నాయో తెలుసుకుని ప్రతి గ్రామానికి వెళితే త్రాగునీటిని రోడ్లు విద్య వైద్యము రైతులకు రైతు భరోసా గురించి ప్రజలు ఆమె దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది మన మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఆరు సూపర్ సిక్స్ పథకాలు మ్యానిఫెస్టో విడుదల చేసినారు మేము తప్పకుండా పథకాలను అమలు చేస్తామని ఆమె తెలిపారు వైయస్సార్సీపి ప్రభుత్వం దుర్మార్గపు చర్యలకు పాల్పడుతు వృద్ధులకు వితంతువులకు దివ్యాంగులకు సకాలంలో పెన్షన్లు ఇవ్వలేక తెలుగుదేశం పార్టీ మీద అభాండాలు వేస్తూ ఓట్ల కోసం ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆమె దయ పట్టారు. రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకుని సైకిల్ కి ఓటు వేయాలని ఆమె కోరారు ఓజీల మండలం వైఎస్ఆర్సిపి నాయకుడు కనుమూరు గోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుని వాకాటి నారాయణరెడ్డి కొండపాటి గంగా ప్రసాదు పరసా వెంకటరత్నం నెలవల సుబ్రహ్మణ్యం వారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినారు. సులూరుపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన నన్ను సైకిల్ పార్టీ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమానికి బలి తిరుపాలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

గెలుపు కోసం అభ్యర్థుల ప్రచారం.. వాళ్ల కోసం

# జగన్ ప్రచారం

తరువాయి



మేము సైతం అంటూ వైసీపీ కోసం ప్రచారానికి సిద్ధమయ్యారు. ప్రచారపర్వంలో త్రిశూల వ్యూహంతో ముందుకు దూకుతోంది వైసీపీ.సిద్ధం అంటూ జగన్ ప్రచారం చేస్తుంటే%ొ%జగన్ గెలుపు కోసం తామంతా సిద్ధం అంటున్నారు ఎన్నారైలు. వైసీపీకి మద్దతుగా ఏపీలో ప్రచారం చేపడుతున్న ఎన్నారైలు..ఇవాళ్టి నుంచి బస్సు యాత్రకు సంసిద్ధమయ్యారు. వీళ్లంతా బృందాలుగా విడిపోయి%ొ%నాలుగు బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు. వైసీపీకి ఓటు ఎందుకు వేయాలో ప్రజలకు వివరిస్తారు. ఈ బస్సు యాత్రను..సజ్జల ప్రారంభించారు.

తరువాయి

# తెలంగాణ ప్రజలకు ప్రత్యేక హామీలు




ఏర్పాటుకేంద్రీయ విద్యాలయాల సంఖ్య పెంపునవోదయ విద్యాలయాల సంఖ్య రెట్టింపుజాతీయ క్రీడల విశ్వవిద్యాలయం ఏర్పాటునాలుగు నూతన సైనిక పాఠశాలల ఏర్పాటుఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) ఏర్పాటుఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ (ఐఐఎఫ్టీ) ఏర్పాటుభారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఏఆర్ఐ) క్యాంపస్ ఏర్పాటునేషనల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు

అధునాతన వైద్య పరిశోధనల కోసం ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) పరిధిలో కేంద్ర వైద్య పరిశోధన సంస్థ ఏర్పాటు73 %ొ% 74 వ రాజ్యాంగ సవరణ ప్రకారం కేంద్ర ప్రభుత్వ నిధులు గ్రామ సర్పంచులకు నేరుగా బదిలీ

ప్రతి ఇంటికి సౌర శక్తితో కూడిన సొంత విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ ఏర్పాటుహైదరాబాద్– బెంగళూరు ఐటీ, ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్ – నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్-వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్ నుంచి నల్గొండ మీదుగా మిర్యాలగూడ ఇండస్ట్రియల్ కారిడార్, సింగరేణి పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుడ్రై పోర్టు ఏర్పాటుహైదరాబాదులో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటుఅంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాంస్కృతిక, వినోద కేంద్రంమేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా

## ఉదయగిరి బరిలో గెలిచేది ఎవరో.....?



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి రాజకీయం రసవత్తరంగా సాగుతుంది వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ తొలిసారిగా ఎన్నికల పోటీ చేస్తున్న ఎత్తులు కు పై ఎత్తులు వేయడంలో సీనియర్లను మించిపోతున్నారు వైసీపీలో ఐక్యత రాగం వినిపిస్తుండగా టిడిపిలో కొన్ని సమస్యలు కనిపిస్తున్నాయి టిడిపి ముఖ్య నేతలు ప్రచారానికి దూరంగా ఉన్నా కాకర్ల తనదైన శైలిలో రాజకీయం చేస్తున్నారు ప్రజలు ఎవరిని గెలిపిస్తారో?....?

# ఉదయగిరి వైసీపీలోనే ఉన్నాం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండల పరిధిలోని గంగుల వారి చెరువుపల్లి పంచాయతీ సంజీవ రాజు పల్లి గ్రామవాస్తవులు అన్నమాట మేమంతా వైసీపీ అంటే తామంతా ఉన్నామని తెలిపారు ఒకరిద్దరు టిడిపి వెళ్ళినంత మాత్రాన తామంతా వెళ్లినట్లు కాదని చెప్పారు రానున్న ఎన్నికల్లో మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మూ లే వినయ్ రెడ్డి తిరుపతి రెడ్డి హక్కుల రెడ్డి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మేకపాటి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు:

### ఉదయగిరి మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి మాజీ జడ్పిటిసి శ్రీనివాసులు రెడ్డి ఖండించారు





ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిపై ఆనం వెంకటరమణారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని వైసీపీ నాయకులు సీఎం ఓబుల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. శుక్రవారం దుర్గం పల్లి గ్రామంలోఇంటి ఇంటి ప్రచారం లో భాగముగా మాట్లాడారు. జగనన్న సంక్షేమ పాలన కొనసాగాలంటే వైసీపీకి ఓటు వేయాలన్నారు. టిడిపికి ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందన్నారు.గతం కంటే మిన్నగా వైసీపీ మేనిఫెస్టో ఉందని రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.మోడల్ ఈవీఎం లతో రాజగోపాల్ రెడ్డి కి ఎలా ఓటు వెయ్యాలో అవగాహన కలిపించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కరెంటు ఓబుల్ రెడ్డి నాగిరెడ్డి బాలబుల్ రెడ్డి నరేంద్ర బాల్ రెడ్డి శివారెడ్డి కేశవ నాగయ్య వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# 'చేజర్ల మండలంలో అభివృద్ధి శూన్యం'



తాళ్లూరిగిరినాయుడు,రవీంద్రరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆత్మకూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. తనను గెలిపిస్తే అన్నివిధాలా అభివృద్ధి పథంలో నడుపుతానని స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఆదురుపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు బీజేపీనాయకులు ఆంజనేయరెడ్డి,

# నిరాశ, నిస్పృహలతో విమర్శలకు దిగుతున్నారు :మేకపాటి విక్రమ్ రెడ్డి.





ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ప్రజాక్షేత్రంలో ప్రజలకు తమ వెంట రాకపోవడంతో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి నిరాశ, నిస్పృహలకు గురై విమర్శించేందుకు ఏమి లేకపోవడంతో వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని, అలాంటి విమర్శలు చేయకుండా ప్రజలకు గతంలో చేసిన సంక్షేమాన్ని, రానున్న రోజుల్లో చేయబోయే సంక్షేమాన్ని వివరిస్తే బాగుంటుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం ఆత్మకూరు మండలం రావులకొల్లు, చెర్లోయడవల్లి, నారంపేట, నాగులపాడు, జంగాలపల్లి, అశ్వీనపురం, నువ్వూరుపాడు, దేపూరు, బండారుపల్లిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామాలలో గత సంవత్సరాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం, ప్రస్తుత మెనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గానికి అత్యవశ్యకమైన హైలెవల్ కెనాల్, నడికుడి శ్రీ కాళహస్తి రైల్వేలైను అభివృద్ది పనుల గురించి చర్చిస్తూ ప్రజలకు వివరిస్తున్నామని, అయితే ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఇలాంటి వాటిపై మాట్లాకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు. జిల్లా పాలనాధికారిపై కూడా ఏకవచన సంబోధనతో విమర్శలు చేశారని, అదే విధంగా నన్ను, మా పార్టీ నాయకులను వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, ప్రజలు వెంట రాకపోవడంతోనే విమర్శలకు దిగుతున్నారని అన్నారు. హైలెవల్ కెనాల్ పనులు ప్రారంభమైనప్పటి నుంచి 9 సంవత్సరాలు ఆత్మకూరు నియోజకవర్గానికి ప్రజాప్రతినిధిగా వ్యవహరించిన ఆయన హయాంలో పనులు ముందుకు సాగలేదని అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక రెండవ విడత పనులు మొదలు పెట్టడం జరిగిందని, మొదటి విడత పనులు ఎక్కడ ఆగిపోయిందో కూడా విచారించి పనులు చేయిస్తున్నారని అన్నారు. భూసేకరణ పనులన్నింటిని పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారానికి వస్తున్న ఆనంరామనారాయణరెడ్డి హైలెవల్ కెనాల్ పనులు తామే ప్రారంభించామని, తామే పూర్తి చేస్తామని చెబుతున్నారని, గతంలో ఎందుకు చేయలేకపోయారో చెప్పాలని అన్నారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో నూతనంగా నిర్మించిన రోడ్డును చూసి తమ హయాంలో నిర్మించిన రోడ్డు అంటూ మాట్లాడుతున్నారని, గత సంవత్సర కాలం ప్రతిపక్ష పార్టీ ఇన్ చార్జిగా ఉన్న మీరు ఏ గ్రామాన్ని సందర్శించకపోవడంతో ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి ఏమిటో తెలుసుకోలేకపోయారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో శాశ్వత అభివృద్ధి వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిందని, సచివాలయాలు, రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణాల ద్వారా గ్రామస్థాయిలోనే పాలన అందిస్తున్నామని, వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి సేవలు అందుతున్నాయని అన్నారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గానికి సాగునీటిని రానివ్వకుండా అడ్డుకున్నారని, నాలుగు సంవత్సరాల పాటు వర్షాలు కురిసిన ఆత్మకూరు నియోజకవర్గంలో లోకేష్ పర్యటనతో వర్షాలు నిలిచిపోయాయని, మళ్లీ మా నియోజకవర్గానికి ఆయనను తీసుకురావద్దని వేడుకుంటున్నామని అన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం రాష్ట్ర విభజన చేపట్టాలని ప్రభుత్వం చూస్తే అప్పుడు మంత్రిగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి ఎం మాట్లాడకుండా ఢిల్లీ పెద్దలతో మాట్లాడి ఆర్థిక మంత్రి అయ్యారని, అలాంటి వ్యక్తి స్వలాభం కోసం మాత్రమే చూసుకుంటారని ఆ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ఒక్కసారైనా రాష్ట్ర విభజన చేయవద్దు అని ఒక్కరోజు కూడా మాట్లాడలేదన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో గడప దాటకుండానే పింఛను అందచేయడం జరిగిందని, నారా లోకేష్ ఇప్పుడే మా ప్రజాప్రతినిధే పింఛను ఇస్తారంటూ జన్మభూమికమిటీలను ప్రకటిస్తున్నారని, ప్రజలు ఇది గమనించాలని అన్నారు. మళ్లీ పొరపాటున కూడా మీరు తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటు వేస్తే జన్మభూమి కమిటీల పెత్తనం వస్తుందన్నారు. జగనన్న ప్రభుత్వం చెప్పింది చేస్తున్నాం, చేసేది చెబుతున్నాం కాబట్టి ధైర్యంగా ప్రతి ఒక్కరిని అడుగుతున్నామని, ఆత్మకూరు నియోజకవర్గంలో 80 వేల ఎకరాల్లో భూ సమస్యలను పరిష్కరించడం జరిగిందని, ప్రతి ఒక్క రైతు కుటుంబంలో ఆనందం నెలకొల్పడం జరిగిందని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ వైఎస్సార్సీపీ సంక్షేమ పథకాలతో రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందంటూ ఎన్నో మాటలు చెప్పి ఎన్నికల సమయంలో అదే సంక్షేమ పథకాలను అందిస్తూ మెనిఫెస్టోను సిద్ధం చేసి అందించారని, అంటే జగనన్న సంక్షేమాన్ని పరోక్షంగా వారు కూడా ఒప్పుకున్నట్లే కదానన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో వేమన్న ప్యాకేజీతో అనేక మంది నాయకులను ప్రలోభాలకు గురిచేశారని, అయితే ప్రతిపక్షాలు ఎన్నో ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, జగనన్న మెనిఫెస్టోపై ప్రతి ఒక్కరికి నమ్మకం ఉందని, మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించాలని కోరారు.

## దేశంలోనే ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఆరోగ్య భీమా....25 లక్షలు అందనుంది. టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 47వ డివిజన్లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, పొంగూరు నారాయణ గార్లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బీడీ కార్మికులు, తయారీదారులు నివసిస్తున్నారని, తమలాంటి అసంఘటిత రంగాల కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, తమకు ఆరోగ్య భీమా వంటి సదుపాయాలు కలిపించాలని కోరారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలో ఆరోగ్య భీమాకు పెద్దపీట వేసున్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా కల్పించడం జరుగుతుందని, అసంఘటిత వర్గాల కార్మికులతో పాటు ప్రతి ఒక్కరికీ ఇది అత్యంత ఉపయోగకరమైన పథకం కానుందని తెలిపారు. ప్రజలందరూ ఎంపీగా వీపీఆర్ గారిని, ఎమ్మెల్యేగా నారాయణ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆలూరులో పెద్దనాన్న గెలుపు కోసం అలుపెరుగని ప్రచారం చేస్తున్న సోదరుని కుమారుడు మల్లికార్జున గౌడ్.



ఆలూరు మే 03 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ విజయం కోసం ఆయన సోదరుడు కీర్తిశేషులు కుమార్ గౌడ్ తనయుడు మల్లికార్జున గౌడ్ పెద్దనాన్న విజయం కోసం చిప్పగిరి మండలంలో మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో సుడిగాలి పర్యటన చేస్తూ ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి మరియు వేయించి మా పెద్దనాన్న వీరభద్ర గౌడును మరియు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటరు దేవుళ్లను ప్రాధేయ పడుతూ ప్రచారం చేస్తున్నారు. మల్లికార్జున గౌడ్ ఏ గ్రామానికి వెళ్లిన ఆ గ్రామంలో తన తండ్రిపై ఉన్న గౌరవంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు విశేషంగా ఘనస్వాగతం పలుకుతూ ఆయనను పూలమాలలు సెలవులతో సత్కరిస్తున్నారు. ఈ సత్కారాన్ని చూసి ఆయన తరించిపోయి ఈ తరుణంలో మా తండ్రి జీవించి ఉంటే మీ అందరి ఆదరాభిమానాలు చూసి ఎంతో గర్వించేవాడు అయితే దేవుడు అనతి కాలంలో ఆయనను తీసుకుపోవడం మా మధ్య లేకపోవడం చాలా బాధగా ఉంది కాబట్టి మీ అందరిలో మా నాన్నను చూసుకుంటున్నాను కావున ప్రతి ఒక్క తెలుగుదేశం నాయకుడు కార్యకర్త అభిమాని మా పెద్దనాన్న ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన మరొక్కసారి ఓటర్ దేవుళ్ళకు నమస్కరిస్తూ విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిగా తిరిగి నారా చంద్రబాబుని మల్లి రప్పిద్దాం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఏ గొనేహాళ్ టిడిపి యువ నాయకులు.







ఆలూరు మే 03 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు మండలం పరిధిలోని ఏ గోనె హాల్ గ్రామంలో ఆలూరు నియోజకవర్గం అభ్యర్థి వీరభద్ర గౌడ్ పంచలింగాల నాగరాజు ఆదేశాల మేరకు బాబును మల్లి రప్పిద్దాం. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి యూత్ లీడర్ ఉగాది రాము యాదవ్, మనీ కుర్తి పంచాయితీ సర్పంచ్ దేవేంద్ర, బూతు ఇంచార్జ్ వి రమేష్, సీనియర్ టిడిపి నాయకుడు మనే కుర్తి వెంకటేష్ , తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై చంద్రబాబు నాయుడును మల్లి రప్పిద్దాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఉగాది రాము యాదవ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో పనిచేసే వాళ్ళ దగ్గరకు వెళ్లి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరంగా తెలియజేయడం జరిగిందిఅక్క చెల్లెల్ని ఓటు అడగని అసమార్థుడు జగన్ అభివృద్ధి గాని ఉద్యోగ అవకాశాలు కానీ కల్పించని ఇటువంటి సీఎంలు మనకొద్దు ప్రతి ఇల్లు ప్రతి ఒక్కరు ఆలోచించి మనం వీరభద్ర గౌడ్ లాంటి మంచి నాయకుడిని ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధి గాని ఉద్యోగ అవకాశాలు గాని సులభంగా సాధించుకోవడానికి అవకాశం ఉండే దిశలో వెళ్లాల్సిన బాధ్యత మన రాష్ట్ర భవిష్యత్తు కానీ మన గ్రామ అభివృద్ధి భవిష్యత్తు మన అందరి మీద ఉంది, ఇప్పుడు మనం తీసుకునే నిర్ణయం మన పిల్లల భవిష్యత్తు కు గట్టి పునాది ఉండాలని ఒక ఓటు వీరభద్ర గౌడ్ కు ఒక ఓటు పంచలింగాల నాగరాజ్ కి మీ పవిత్రమైన ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఈ సభాముఖంగా పేరుపేరున మీకు చేతులు జోడించి కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ గొనేహాల్ యువ నాయకులు తిరుమలరెడ్డి, నాగరాజు, చాకలి రాజశేఖర్, చాకలి రవి, మనీ కుర్తి అయ్యన్న, చిన్న లింగన్న, వడ్డే గోపాల్, గోనెహాళ్ గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టిడిపి విజయం లక్ష్యంగా మొలగవల్లిలో ఇంటింటి ప్రచారం స్వచ్ఛందంగా చేస్తున్న నాయకులు.

ఆలూరు మే 03 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రామనాథ యాదవ్, డీలర్ ఆంజనయ్య, మాజీ డీలర్ కటారు కొండ వెంకటేశ్వర్లు మరియు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ విజయం కోసం 25 సంవత్సరాలుగా వేచి చూస్తున్నాం అవకాశం వచ్చింది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్క ఓటర్కు విన్నవించుకుంటున్నాం కావున ప్రతి ఓటరు తెలుగుదేశం పార్టీ గుర్తు అయినటువంటి సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వేయించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రతి తల్లిని, అక్కను, అమ్మను అవ్వ తాతలను, కోరుతున్నామని వారన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే అభ్యర్థి రావలసిన అవసరం ఎంతైనా ఉంది అయితే ఎన్నికల సమయం తక్కువ ఉండటంతో ఆయన వివిధ గ్రామాలలో సుడిగాలి పర్యటన చేస్తున్నాడు ఆయన వచ్చేంత వరకు వేచి చూడకుండా మేమంతా స్వచ్ఛందంగా పార్టీ విజయం కోసం కృషి చేస్తున్నామని మాజీ ఎంపీపీ రామ్నాథ్ యాదవ్ వెంకటేశ్వర్లు ఆంజనేయ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







# అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందించాలి - ఎన్డీఏ కూటమిని గెలిపించాలి




## -కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిజెపి నాయకులు

గూడూరు, వాస్తవ తెలంగాణ : రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో వైసీపీ పార్టీని గెలిపిస్తే రాష్ట్రంలో అభివృద్ధి కనుమరుగై అవినీతి పెచ్చుమీరిపోయిందని, అలాంటి ప్రభుత్వాన్ని అంతమొందించి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని గూడూరు పట్టణ బిజెపి అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు వెల్లడించారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని అలగనాథ స్వామి సెంటర్, పెద్ద మసీదు వీధి, గాంధీ బజార్, నల్లజాలమ్మ వీధి , పూల తోట, శివాల వీధి,ప్రాంతాల్లో బిజెపి అర్బన్ మండల పార్టీ అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో ఎన్డీఏ బలపరిచిన తిరుపతి పార్లమెంటు సభ్యుడు వరప్రసాద రావు, గూడూరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ల గెలుపుకు మద్దతుగా ప్రచారం చేశారు. ప్రచారానికి ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదే విధంగా కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిచి ప్రధానిగా నరేంద్రమోడీ, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కావాలని శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు .అనంతరం దుకాణాల వద్దకు వెళ్లి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ వైసీపీ పార్టీ వచ్చిన తర్వాత ఎటువంటి అభివృద్ధి లేదని ల్యాండ్ లిక్కర్ సిలికా మాఫియా ఎక్కువైపోయిందని చదువుకున్న యువకులకు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని తెలిపారు .రాబోయే ఎన్నికల్లో తిరుపతి బిజెపి ఎంపీ అభ్యర్థి ప్రసాద్ రావు గుర్తు కమలం సునీల్ కుమార్ గుర్తు సైకిల్ పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో టౌన్ బిజెపి యువ నాయకులు కె దయాకర్, జిల్లా కార్యదర్శి బిందు మహేశ్వర్ రెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు, ఈరి బోయిన వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు, టౌన్ ఓబీసీ అధ్యక్షులు.. కటికాల సురేష్, డాక్టర్ మహేష్ పి చంద్ర, టౌన్ కార్యదర్శి... వైచిట్టి, శివ, నరేంద్ర రాజు, యువ మోర్ఛ శంకర్, విస్తారక్ వెంకట సుధాకర్ రాజు, సీనియర్ బిజెపి నాయకులు.. సత్తిరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు ప

# నిరుపేద మహిళ కుటుంబానికి అండగా జాంబవ మహాసేన



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో గతవారం అనారోగ్యతో బాధపడుతు మృతి చెందిన నోముల వెంకటమ్మ (70) కుటుంబానికి జాంబవ మహాసేన కమిటీ సభ్యులు అండగ నిలబడి ఈరోజు వారి కుటుంబ సభ్యులైన కుమార్తెలకు 12400/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు జాంబవ మహాసేన ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, చిప్పలపల్లి రవి, నోముల సుదర్శన్, నోముల మల్లేష్, నోముల పర్వతాలు, నోముల ప్రవీణ్ కుమార్, నోముల శ్రీరాములు, ముత్యాల శివ, నోముల విష్ణు, నోముల వంశీ, చిప్పలపల్లి సత్తయ్య, నోముల లక్ష్మణ్, నోముల రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సిల్వేరు వెంకట్



ఎల్బీనగర్ మే 3 వాస్తవ తెలంగాణ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు తథ్యమని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ యూత్ మాజీ అధ్యక్షులు సిలివేరు వెంకట్ కుమార్ తీగల కృష్ణారెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సరూర్‌నగర్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని మహేందర్ యాదవ్, మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు బేర బాలకిషన్, నాయకులు చక్రధర్ రావు, అంబేద్కర్ నగర్ సంక్షేమ సంఘం నాయకులు కదారి యాదగిరి యాదవ్, ఎడ్ల మహేందర్ గౌడ్, భూటాసింగ్ నాయక్, శ్రీశైలం రజక, చాట్లపల్లి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ పట్టణ పద్మశాలీల ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



ఆర్మూర్ మే 03 వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆర్మూర్ పట్టణ పద్మశాలీల ముఖ్య నాయకులు అయినటువంటి మాజీ కౌన్సిలర్ గుద్దేటి రమేష్ , ఆర్మూర్ పట్టణ పద్మశాలీల సంఘం(8 తర్పల) అధ్యక్షులు అంబల్ల శ్రీనివాస్ , మాజీ వార్డు సభ్యులు (8 తర్పల) అధ్యక్షులు గుద్దేటి డిష్ రాము ,ఆర్మూర్ నియోజకవర్గ పద్మశాలీల సంఘం అధ్యక్షులు దాసరి అనిల్ ,ఈరోజు మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ విప్ అనిల్ ఈరవత్రి మరియు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి ,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్ , ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ ,కౌన్సిలర్లు శాల ప్రసాద్ ,కొంత మురళి , ఆర్మూర్ మాజీ సర్పంచ్ సదాశివ్ ,మాజి కౌన్సిలర్ మహమూద్ అలీ ,ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు జిమ్మి రవి ,అజ్జు బాయ్ ,రాజు భాయ్ ,చిట్టి రెడ్డి పాల్గొన్నారు.

# కారేపల్లి, మంచుకొండ లో మంత్రి పొంగులేటి, రఘురాం రెడ్డి ముమ్మర ప్రచారం



కారేపల్లి/రఘునాథపాలెం: సీపీఐ, సీపీఎం బలపరిచిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి భారీ విజయాన్ని కాంక్షిస్తూ ఆయనతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం రాత్రి కారేపల్లి, మంచుకొండ లో విస్తృత ప్రచారం చేశారు. ప్రజా సంక్షేమ పాలన కోసం హస్తం గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలపై అధిక ధరల భారం మోపిందని, సామాన్యుడు బతకలేని దుస్థితిని తీసుకొచ్చిందని విమర్శించారు. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే రోజులు పోయాయని తెలిపారు. ఈ సందర్భంగా రెండు చోట్లా జనం విశేషంగా తరలివచ్చి. ప్రదర్శన తీశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన పిప్రి ఇశ్రా నాయక్ తండా బిఆర్ఎస్ నాయకులు



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పార్టీ సురేష్ షేట్కార్ స్వగృహంలో శుక్రవారం నారాయణఖేడ్ మండలం మండలం పరిధిలో పిప్రి ఇశ్రా నాయక్ తండా చెందిన నాయకులు మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ సమక్షంలో స నెహ్రూ నాయక్, గోపాల్, శివరాం, జైపాల్, వసరం, తులషిరం, లక్ష్మన్, హేమ్లా నాయక్, జైపాల్ నాయక్, దేవుసింగ్ నాయక్, భీమ్లా నాయక్, సంగ్రామా నాయక్, హరిషింగ్ నాయక్, కిసాన్ నాయక్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విఠల్, నెహ్రు, భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి




కొలతలకు సంబంధం లేకుండా ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలి.

ఉపాధి కార్మికులకు 200 రోజులు పని పొడిగించి కుటుంబంలో అందరికీ పని కల్పించాలి

వాస్తవ తెలంగాణ ఖమ్మం: అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏ ఐ పి కే ఎం ఎస్) రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్. ఉపాధి హామీ పనిని కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని, ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పూనుకుంటున్న మోడీకి మూడోసారి అధికారాన్ని ఇవ్వద్దని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏ ఐ పి కే ఎం ఎస్) రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అన్నారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంఘం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఒక బృందంగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధి కూలీల పని అడ్డాల కాడికి వెళ్లి సర్వేలు చేస్తూ అందులో భాగంగా శుక్రవారం కామేపల్లి మండలంలోని పలు ఉపాధి కార్మికుల అడ్డాల కాడికి వెళ్లి పనులను పరిశీలించి ఉపాధి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు అనంతరం వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కామేపల్లి ఎంపీడీవోకు అందజేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలకు పాల్పడుతుందని, నిధులను తగ్గించడానికి అనేక సమస్యలు సృష్టించి పథకాన్ని పాతరపెట్టే ప్రయత్నం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు చెల్లించి పెండింగ్లో ఉన్న వేతనాలను ఇవ్వాలని అలానే వారానికి ఒకసారి మస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలి పని ప్రదేశంలో ఓఆర్ఎస్ మెడికల్ కిట్లు మజ్జిగ పాకెట్లు. మంచినీళ్లు. టెంటు సౌకర్యం. వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలి. గడ్డ పలుగులు. పారలు. బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలి పని ప్రదేశంలో ప్రమాదవశాతు చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎన్ఎంఎంఎస్ లను నుండి ఏపీఓ లను అందరిని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలి. ఈఎస్ఐ. పిఆర్సి ని అమలు చేయాలి అని వారు అన్నారు ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పూనుకుంటున్న మోడీకి మూడోసారి అధికారాన్ని ఇవ్వద్దని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్ ఏ ఐ పి కే ఎం ఎస్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కూరాకుల నరసయ్య కేలోత్ పాపారావు ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు గుగులోతు తేజ నాయక్ ప్రగతిశీల వ్యవసాయ సంఘ నాయకులు చల్లా రాజు ఎర్రయ్య సీతారాములు బిక్షం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపియం అభ్యర్థి గెలుపుకై జరిగే రోడ్ షో జయప్రదం చేయండి




రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : భువనగిరి పార్లమెంటు సిపియం అభ్యర్థి యండి జహంగిర్ గెలుపును కాంక్షిస్తూ 6వ తేదిన రామన్నపేట మండల కేంద్రంలో జరిగే సిపియం రోడ్ షో ను జయప్రదం చేయాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సిపియం కార్యాలయంలో జరిగిన మండల కమిటి సమావేశంలో మాట్లాడుతూ నిస్వార్థంగా,నిరాడంబరంగా 35 సంవత్సరాల నుండి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న సిపియం అభ్యర్థి యండి జహంగిర్ కు రామన్నపేట ప్రాంత ప్రజలు అత్యదిక ఓట్లు వేసి ఆశీర్వదించాలని అన్నారు. సాగునీరు, బస్తా సమస్య,విద్యా,వైద్యం అనేక సమస్యలపై ప్రజలను కూడగట్టి పోరాటం నడిపిన వ్యక్తిని పార్లమెంటుకు పంపించాలని అన్నారు. 6వ తేదిన రామన్నపేటలో జరిగే రోడ్ షో కు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు వనం ఉపెందర్, కూరెళ్ళ నర్సింహచారి, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య,వైస్ యంపిపి నాగటి ఉపేందర్, కల్లూరి నగేష్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, యండి రషీద్,తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు పాల్గొన్నారు.

# క్యామ మల్లేష్ గెలుపు ఖాయం : మిర్యాల మల్లేష్



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్షేమ మల్లేష్ గెలుపు ఖాయమని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మిర్యాల మల్లేశం అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృశ్య రాష్ట్ర ప్రజలందరూ బిఆర్ఎస్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఒక కురుమ కులానికి చెందిన బడుగు బలహీన వర్గాల వ్యక్తిని పార్లమెంట్లో తన గళాన్ని వినిపించే అవకాశం కల్పించినందుకు కెసిఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఐదు నెలల నుండి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతోటి రాష్ట్ర ప్రజలందరినీ అయోమయ స్థితికి గురిచేసి అధికారం చేపట్టిన నాటినుండి నేటి వరకు ముఖ్యమంత్రి మాటలకు పరిమితమయ్యాడు గాని కార్యరూపణ చేయలేకపోయాడు. రైతులకు రైతుబంధు, కళ్యాణ లక్ష్మి పని పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేశాడు. రాష్ట్ర ప్రజలందరు కేసీఆర్ నాయకత్వాన్ని సంపూర్ణంగా నమ్ముతున్నారు. కనుక భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా క్యామ మల్లేష్ వమని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# పొలాల్లో పనిచేస్తున్న ఉపాధి దగ్గరకు వెళ్లి టిడిపి అభ్యర్థుల విజయం కోసం ప్రచారం నిర్వహిస్తున్న జిల్లా టిడిపి అధికార ప్రతినిధి.

బెంగళూరు కిషోర్.

ఆలూరు మే 03 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు మండలం పరిధిలోని పెద్ద హెూతూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి అనంతరం పొలాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆలూరు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బీ వీరభద్ర గౌడ్ తనయుడు యువనేత గిరి మల్లేష్ గౌడ్ ఆదేశాలు మేరకు శుక్రవారంరోజు ఉదయం పెద్దహెూతూరు గ్రామంలో పెద్దహెూతూరు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు టీడీపీ నాయకులు పిలుపు మేరకు పెద్దహెూతూరు గ్రామ శివారులో ఉపాధి హామీ పనిచేస్తున్న ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి న



కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి బెంగుళూరు కిషోర్ టీడీపీ అధినేత మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు.

1 యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు రూ .3,000 నిరుద్యోగ భృతి

2 స్కూల్ కి వెళ్ళే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ. 15,000

3 ప్రతీ ఏటా రైతుకు రూ. 20,000

4ప్రతి ఇంటికి ఉచితంగా సంవత్సరానికి 3 సిలిండర్లు

5ప్రతి మహిళకు నెలకు రూ. 1,500

మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,

ఇవన్నీ రావాలంటే చంద్రబాబు నాయుడు ని సీఎం చేయాలి

ఆలూరు నుంచి వీరభద్ర గౌడ్ గారిని గెలుపిద్ధం ఎంపీ గా నిలబడిన పంచలింగాల నాగరాజు ని గెలుపిద్ధం అని వారిని ఉత్తేజపరుస్తూ తెలుగుదేశం పార్టీ సూపర్ శిక్ష పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి విజయమే లక్ష్యంగా ఆలూరు పంట పొలాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి పార్టీ విజయం కోసం ప్రచారం చేస్తున్న జిల్లా నాయకులు నరసప్ప.



ఆలూరు మే 03 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు శాసనసభ ఎన్నికలు పోలింగ్ తేదీ సమీపిస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తూ నాయకుడు ఆదేశాల మేరకు ప్రతిరోజు ఒక ప్రదేశాన్ని నిర్ణయం తీసుకొని ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛందంగా ప్రచారంలో దూసుకుపోతున్న విధానం చూస్తే ఆలూరు నియోజకవర్గంలో ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగురువాస్తారని నమ్మకం ప్రజలలో కలుగుతుంది. అదేవిధంగా శుక్రవారం రోజు ఉదయం జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి వీరభద్ర గౌడ్ సైకిల్ గుర్తుకు, మరియు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పంచలింగల నాగరాజు సైకిల్ గుర్తెకు ఓటు వేసి చేయాలని ఉపాధి హామీ కూలీలకు సూపర్ సెక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకే ఓటు వేయాలని నాయకులు కోరారు. ఈ కార్య క్రమం లో జిల్లా నాయకులు నరసప్ప, నాగరాజు, చంద్ర శేఖర్, కొమ్ము రామాంజనేయులు, మసాలా జగన్, రామంజి ,ఉలిగప్ప, గోవిందు, నరసింహ, రామంజి, కాళీ, తదితరులు పాల్గొన్నారు

# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీగా మీసాల సతీష్ పటేల్, నియామకం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు) : శుక్రవారం రోజు స్థానిక 46వ డివిజన్ గోదావరిఖని రమేష్ నగర్ నివాసి 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఎనలేని సేవలు చేసిన వ్యక్తి మీసాల సతీష్ పటేల్, వారి సేవలు గుర్తించి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్, ఆదేశాల మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీగా మీసాల సతీష్ పటేల్ నియమిస్తూ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. రామగుండం కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీగా నియమించినందుకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, దిటి బాలరాజు, మాదరబోయిన రవికుమార్, నాయిని ఓదెలు, పట్టణ అధ్యక్షులు తిప్పారావు శ్రీనివాస్, గట్ల రమేష్, ముస్తఫా, పాతపల్లి ఎల్లయ్య, నీలం రాజు, బొల్లం మధు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ గా విజయంసాధించిన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్పర్సన్, గడమల్ల వరలక్ష్మి.




రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)ప్రముఖ న్యాయవాది మహిళా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్పర్సన్ గడమల్ల వరలక్ష్మి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ గా విజయంసాధించిన విషయాన్ని పురస్కరించుకొని ఎం డి హెచ్ డబ్ల్యూ ఎస్ ఆశ్రమంలోని నిర్వాహకులు పోచంపల్లి రాజన్న ఆధ్వర్యంలో దళితరత్న డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య అభినందించి ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా దేవి లక్ష్మీనరసయ్యా మాట్లాడుతూ పేద బలహీన వర్గాల మహిళలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని మీ వంతుగా అతి తక్కువ ఫీజులతో సహకరించాలని సేవా దృక్పథంతో న్యాయవాద వృత్తిలో ఇంకా పైకి మంచి పేరు రావాలని అన్నారు.

# పేద బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నీలం మధును గెలిపించండి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపు చేస్తానని ప్రకటించిందని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పేద బడుగు బలహీనవర్గాల అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు బ్రాహ్మణపల్లి వెంకటాపూర్ ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఆరు హామీలను ఇచ్చారని ఆరు హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందని అన్నారు పేదలకు అండగా ఉండి ఏ కష్టం వచ్చినా ఆదుకొని వ్యక్తి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అని ఆయన నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుందని అన్నారు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి నాయకుడు నీలం మదును భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటమి అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నాయకులు ఎల్లారెడ్డి మహేందర్ రెడ్డి యాదగిరి సత్యనారాయణ పోచమ్మ నర్సింలు అభిలాష్ రమేష్ రాజు నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డిలో ఓటర్ స్లిప్పుల పంపిణీ పరిశీలించిన కలెక్టర్



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణం కింది బజారులో ఓటర్ స్లిప్పులు పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ వల్లూరు ప్రాంతీయ శుక్రవారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లు స్వయంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్పులను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విజయలక్ష్మి బి ఎల్ వోలు సూపర్వైజర్లు పాల్గొన్నారు ఓటర్ స్లిప్పులు అందించి మీరు ఎన్నుకున్న అభ్యర్థికి ఓటు వేయాలని తప్పకుండా ఓటు వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

# బిజెపి అభ్యర్థిని గెలిపించండి కార్యకర్తలు



సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సారెడ్డి కోరారు. కంది మండలం ఆరుట్ల చిదురుప్ప గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి చేరినట్లు చెప్పారు మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు సదానంద చారి పాల్గొన్నారు. పనికి ఆర పథకం చేసే కూలీల వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వారికి వినిపించి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని వారు కోరినారు.

# అల్లాదుర్గం టేక్మాల్ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**అందోల్ నియోజకవర్గానికి ఇండస్ట్రీ తీసుకొస్తా నిరుద్యోగులకు ఉపాధి హామీ కల్పించే బాధ్యత నాది ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



వాస్తవ తెలంగాణ న్యూస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి పవన్: ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ ఎంజీఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అల్లాదుర్గం టేక్మాల్ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలలోపే ఆందోల్ నియోజకవర్గానికి 500 కోట్ల రూపాయల శంకుస్థాపనలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ గారిని గెలిపించాలని కోరారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కాకముందే ఇచ్చినటువంటి హామీలను నెరవేరుస్తూ వస్తున్నటువంటి ప్రభుత్వం మనది అని అన్నారు కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ప్రజలకు తెలుసునని తెలిపారు పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఆందోల్ నియోజకవర్గానికి ఏమి చేసిందని ఎద్దేవ చేశారు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే జేఎన్టీయూ పాలిటెక్నిక్ కళాశాలలు మార్కెట్ యార్డులు సింగూర్ జలాలు ఇచ్చినటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీది మరి టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు ప్రభుత్వంలో ఉండి ఏమి ఉద్ధరించారని మాట్లాడారు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కారు గారిని బారి మెజారిటీతో గెలిపించాలని తెలిపారు గత పది సంవత్సరాల కుటుంబ పాలన పోవడానికి యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సుదీర్ఘ పోరాటం చేశారన్నారు రాష్ట్రంలో స్వేచ్ఛాయుత ప్రజాపాలనను కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇచ్చిన వాగ్దానాలు ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు పాలన చేపట్టిన నాలుగు నెలల్లోని ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు

# బీఆర్ఎస్ పార్టీపై ఫైర్ అయిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**-బీసీ బిడ్డను గెలిపించుకోవాలి.**

**-రెండు సార్లు ఎమ్మెల్యేగా నన్ను గెలిపించినందుకు ఎన్నో అభివృద్ధి పనులు చేశాను.**

**-ఎమ్మెల్యేలకు 30 కోట్లు ఇచ్చి ఉందామనుకుంటున్నా.**

**-బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా చేసింది.**

**-నా వల్లనే సునీత రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచింది.**

**-నాకు ఎంపీ టికెట్ ఇస్తానని మోసం చేసింది బీఆర్ఎస్ పార్టీ.**

**-నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి.**

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ//నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బైక్ ర్యాలీలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తో పాటు మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,సుహాసిని రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం నర్సాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఎంపీ అభ్యర్థిగా బలపరిచిన ముదిరాజ్ ముద్దుబిడ్డ నీలం మదును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రెండు సార్లు నన్ను గెలిపించినందుకు నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. నాలుగు లైన్ల రోడ్లు, డిగ్రీ కాలేజ్, 14 చెక్ డ్యామ్ లు నిర్మించడం జరిగిందన్నారు. ఒక్కొక్కరికి 30 కోట్లు ఇచ్చి బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను కొనడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. తెలంగాణను దివాలా తీయించేలా చేసిందని విమర్శించారు. నర్సాపూర్ ఎమ్మెల్యేగా గెలిచిన సునీత రెడ్డి నా వల్లనే గెలిచిందని తెలిపారు. నా చేతుల మీదుగా ఆమెకు బీఫామ్ ఇప్పించి నాకు ఎంపీ టికెట్ ఇస్తానని చెప్పి మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. డబ్బులు లేవని చెప్తున్నా బీఆర్ఎస్ పార్టీ ఇన్ని సమావేశాలు పెట్టడానికి డబ్బు ఎక్కడి నుంచి వస్తుందని ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ నీలం మధు చేత 20 కోట్ల వరకు అడ్వర్టైజ్మెంట్లకు ఖర్చు పెట్టించుకుందని ఇప్పుడు ఆయనను పక్కకు పెట్టిందని విమర్శించారు. నేను నోరు తెరిస్తే మీ అందరి బాగోతాలు బయటపడతాయని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ నాకు ఊరికే ఇవ్వలేదని తెలిపారు. మొదటి నుండి నేను ప్రజలలో ఉంటున్నానని ఎట్టైనా గెలుస్తాననే ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీ నాకు టికెట్ ఇచ్చిందని తెలిపారు. ఇప్పటివరకు నా పేరు ఎక్కడ ఎత్తలేని మీరు ఇప్పుడు నన్ను విమర్శిస్తున్నారు అంటే మీరు నాశనం అవ్వడానికే అని మాజీ మంత్రి హరీష్ ను ఉద్దేశించి మాట్లాడారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది అన్నారు. ప్రజలు గెలిపించిన ప్రభుత్వాన్ని పది రోజులలో 20 రోజులలో పోతదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంటున్నారని ఎలా పోతుందో చూస్తామని అన్నారు. 10 సంవత్సరాలు మీరు చెప్పింది వినాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పది రోజులలో 20 రోజులలో పోతుందని భయపడతారా అని విమర్శించారు. సర్పంచులకు డబ్బులు ఇచ్చి ఓట్లు కొంటే గెలుస్తామనడం నీ సిద్దిపేటలో నడుస్తుందని హరీష్ రావు ని విమర్శించారు. మీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యాలరీలలో ఐదు గ్యారంటీలు అమలయ్యాయి అని తెలిపారు. ఐదు సంవత్సరాలలో రుణమాఫీ చేయలేని మీరు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీనీ ఈరోజు చేస్తావా రేపు చేస్తావా అనడం ఎంతవరకు సమంజసం అనీ ప్రశ్నించారు. ఆగస్టు 15 వరకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు జడ్పీటీసీలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మీడియాను దూషించిన తోపాజి అనంత కిషన్ పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలి

**-జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కు, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి జర్నలిస్టుల వినతి.**



నర్సాపూర్,వాస్తవ తెలంగాణ //మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రధాన అనుచరుడు ఉమ్మడి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోపాజి అనంత కిషన్ కొన్ని పేపర్ల పట్ల, ఎలక్ట్రానిక్ మీడియా పట్ల అసభ్యకరంగా మాట్లాడారని అనంత కిషన్ పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం నర్సాపూర్ లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి నర్సాపూర్ జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ తో పాజి అనంత కిషన్ చదువుకొని అజ్ఞానిలా పేపర్ల పట్ల, ఎలక్ట్రానిక్ మీడియా పట్ల అసభ్యకరంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధిష్టానం వెంటనే స్పందించి తోపాజి అనంత కిషన్ పై చర్యలు తీసుకోవాలని లేకుంటే జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజు గౌడ్, శ్రీనివాస్, కరీం, సుధాకర్, బిక్షపతి ,శంకర్, యాదగిరి, భాస్కర్ ,శ్రీశైలం, దస్తగిరి, మైపాల్, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

# ఓం ఓటింగ్ ప్రారంభించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ టీవీ గౌతమ్

ఖమ్మం వాస్తవ తెలంగాణ : లోక్సభ ఎన్నికల సందర్భంగా వయోవృద్ధులు, దివ్యాంగులకు శుక్రవారం నుంచి ఈనెల 8వ తేదీ వరకు హెూం ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీ.పి గౌతమ్ తెలిపారు. గురువారం ఆయన కలెక్టరేట్లో ఉద్యోగులతో సమావేశం మాట్లాడుతూ.. 85 ఏళ్ల వయసు పైబడిన వారు, దివ్యాంగుల ఇంటికి వెళ్లి ఓటు వేయించాలని సూచించారు. ఈ విషయమై ముందస్తుగా ఓటర్లకు సమాచారం ఇచ్చి వెళ్లాలన్నారు



# సైబరాబాద్ ఎస్ వో టి పోలీసులు అక్రమ ఆయుధాల రాకెట్ ను ఛేదించి. 3 లైవ్ రౌండ్ లతో పాటు ఒక పిస్టల్ ను పట్టుకున్నారు



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు సైబరాబాద్ పోలీసులు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు, అనుమానిత వ్యక్తుల తనిఖీలు నిర్వహిస్తున్నారు.వాహనాల తనిఖీల్లో భాగంగా జీడిమెట్ల పీఎస్ పరిధిలోని అయోధ్యనగర్, చింతల్ లో గత రాత్రి ఎస్ఓటీ బాలానగర్ పోలీసులు, జీడిమెట్ల పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఓ యువకుడు యాక్టివా వాహనంపై రావడంతో అతని కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయి. అతడిని ఆపి సోదాలు చేయగా, అతని వద్ద మూడు బుల్లెట్ల తో కూడిన ఒక కంట్రీ మేడ్ పిస్టల్ లభ్యమైంది, దానిని స్వాధీనం చేసుకుని విచారించారు.విచారించగా తన పేరు గుడ్డి వంశీ కృష్ణగౌడ్ అని, జీడిమెట్ల కుతుబుల్లాపూర్ అయోధ్యనగర్ కు చెందినవాడని వెల్లడించారు. మధ్యప్రదేశ్ కు చెందిన ఒక విశాల్ యాదవ్ (గన్ రన్నర్) గత సంవత్సరం ఫేస్‌బుక్ ద్వారా పరిచయం అయ్యాడు. గత సంవత్సరం నుండి ఫోన్ లలో అనేక సంభాషణల తర్వాత. తాను ఆయుధాలు సరఫరా చేస్తుంట్టానని, మీకు ఆసక్తి ఉంటే పిస్టల్స్ సరఫరా చేస్తానని, హైదరాబాద్ లో ఆయుధాలు అమ్మడం ద్వారా భారీగా డబ్బు సంపాదించ వచ్చని విశాల్ యాదవ్ వెల్లడించాడు. వంశీ ఆయుధాల వ్యాపారం ప్రారంభించడానికి అంగీకరించి ఒక పిస్టల్ (ధర లిరూ. 50,000) కోసం గత నెలలో ఫోన్ పే ద్వారా రూ. 19,000/- చెల్లించాడు. విశాల్ మార్చి 6 న వరంగల్ ఖాజీపేటకు వచ్చి పిస్టల్ తీసుకుని వచ్చానని వంశీకి చెప్పాడు. లివంశీ ఖాజీపేట తన యాక్టివా వాహనం పై వెళ్లి విశాల్ ను కలిసి రూ. 30,000/- నగదు ను విశాల్ కు చెల్లించి 3 లైవ్ రౌండ్ల తో కూడిన పిస్టల్ తీసుకుని కుతుబుల్లాపూర్ కు తిరిగి వచ్చాడు. అతను గత ఒక నెల రోజులనుండి (ధర 2 లక్షలు మరియు ప్రతి తూట 8 వేలకు) నగరంలో కొనుగోలుదారుల కోసం (స్థానిక సంఘ వ్యతిరేకులు, ల్యాండ్ గ్రాబర్స్ లేదా గుండాలు) వెతుకుతున్నాడు.అందులో భాగంగానే నిన్న రాత్రి ఆయుధంతో బయటికి వచ్చి యాక్టివా బైక్ పై బాలానగర్ వైపు వెళ్తూ మార్గమధ్యలో చింతల్ వద్ద %ూు% బాలానగర్ పోలీసులు మరియు జీడిమెట్ల పోలీసులు సంయుక్తంగా వాహన తనిఖీలు చేస్తుండగా పట్టుబడ్డాడు అతనినుండి 3 రౌండ్ల తో లోడ్ చేయబడిన ఒక కంట్రీ మేడ్ పిస్టల్ ను స్వాధీనం చేసుకోడం జరిగింది ఇతనిని పట్టుకోవడం ద్వారా ఆయుధం సంఘ వ్యతిరేకుల చేతుల్లోకి వెళ్లకుండా సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు అడ్డుకోగలిగారు. అలాగే ఇంతకు ముందు ఎవరికైనా ఆయుధాలు విక్రయించారా అనే కోణం లో కూడా పోలీసులు విచారిస్తున్నారు.

# నేడు బిజెపి ఇంటింటి ప్రచారానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున పోల్గొనలి: నత్తి మల్లేష్ ముదిరాజ్

మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ఎన్నికల ప్రచారం మనోహరాబాద్ మండలంలోని కళ్లకల్ , కుచారం, మనోహరబాద్, గ్రామాలలో ఉదయం 7:30 లకు ఎన్నికల ప్రచారం ఉన్నందున అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చిన బిజెపి సీనియర్ నాయకులు కాల్లకల్ గ్రామ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు



# నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :'స్వయం కార్మికుల కోసం పౌరులు' నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా (%చీ-ూ ా ఎ ×%) నుండి శుభాకాంక్షలు. వీధి వ్యాపారులు మన జీవితంలో అంతర్భాగంగా ఉన్నారు, చౌక ధరలకు మరియు అందుబాటులో ఉన్న ప్రదేశాలలో అవసరమైన సేవలను అందిస్తారు. సంవత్సరాలుగా, ఎన్ ఏ ఎస్ బి ఐ 2004లో మొదటి పట్టణ వీధి వ్యాపారుల పాలసీని మరియు 2014లో వీధి వ్యాపారుల (జీవనోపాధికి రక్షణ మరియు వీధి వ్యాపారుల నియంత్రణ) చట్టాన్ని రూపొందించడానికి సహకరించింది. అదనంగా,ఎన్ ఏ ఎస్ బి ఐ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, మైక్రోఫైనాన్స్ సపోర్ట్ మరియు ప్రసిద్ధ స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ వంటి వివిధ అంశాలను ప్రచారం చేసింది. ముఖ్యంగా, దేశవ్యాప్తంగా 80 లక్షల మంది వీధి వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చే పథకాన్ని ప్రారంభించడంలో ఎన్ ఏ ఎస్ బి ఐ కీలక పాత్ర పోషించింది. మేము 2014 చట్టం అమలులోకి వచ్చి 10వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో, మేము 1 మే 2024న దీనిని జరుపుకుంటున్నందున, 38 లక్షల మంది వీధి వ్యాపారులకు విక్రయ ధ్రువీకరణ పత్రాల జారీ, 4600 పట్టణ విక్రయ కమిటీలను ఏర్పాటు చేయడం వంటి సంభావ్య విజయాలను పరిశీలిస్తాము మరియు 10000 కంటే ఎక్కువ వెండింగ్ జోన్‌లు ప్రకటించబడ్డాయి. మీలాంటి గౌరవనీయులైన పౌరుల ప్రమేయం మా ప్రచారానికి మరింత మద్దతునిస్తుందని మేము సంవత్సరాలుగా గ్రహించాము. అందువల్ల, దేశవ్యాప్త ఎన్ ఏ ఎస్ బి ఐ ప్రచారాన్ని 'సిటిజన్స్ ఫర్ సిటిజన్స్'ని ప్రారంభిస్తోంది, ఇది ఈ ప్రచారంలో మాతో చేరడానికి దేశవ్యాప్తంగా ఉన్న పౌరుల నుండి మద్దతు పొందడం మరియు అవగాహన కల్పించడానికి మరియు సహనంగల పౌరులను పాల్గొనేలా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ చొరవను ప్రారంభించడానికి, మేము చట్టం యొక్క పదేళ్లు పూర్తి అయిన 1వ మే 2024న ప్రారంభోత్సవాన్ని నిర్వహిస్తున్నాము.ఈ కార్యక్రమంలో మీ హాజరు కోసం మేము ఎదురుచూస్తున్నాము. మీరు హాజరు కాలేకపోతే, కాస్వీ యొక్క పనిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి మీరు ఎలా సహకరించవచ్చో మాకు తెలియజేయండి. ఈ కార్యక్రమంలో నాస్వి రాష్ట్ర అధ్యక్షుడు రంగా శాలివాహన్, ఎండి జాంగిర్ గాజులరామారం పి వి సి నెంబర్ సతీష్ కుమార్ మరియు స్వీట్ ప్రింటర్స్ జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ ప్రియాంక కోపరేటివ్ సొసైటీ అకౌంటెంట్ నిర్వహిస్తున్నారు




# శివ్వంపేట మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు రోడ్ షో



శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటలకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు మండల కేంద్రంలో రోడ్ షో మరియు కార్నర్ మీటింగ్ లో పాల్గొంటారని భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి, మండల ప్రధాన ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల తెలియజేశారు. ఈ యొక్క రోడ్ షోలో మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ యొక్క కార్నర్ మీటింగ్ మరియు రోడ్ షోను విజయవంతం చేయగలరని మండలంలోని నాయకులకు మరియు కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోద రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ హనుమంతు రమణారావు , సీనియర్ నాయకులు కొండల్ రావు, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ , మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ , వెంకట్ రెడ్డి , బీజేవైఎం నాయకులు బల్కంపేట భాస్కర్, వంజరి శ్యామ్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 98 లక్షలు పట్టుకున్న సైబరాబాద్ ఎస్ ఓ టి పోలీసులు



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ : బ్యాంకు లకు నగదు తీసుకువెళ్లే 2 వాహనాలలో రూ. 98,32,200/- సరైన క్యూఆర్ కోడ్‌లు మరియు ఎన్నికల సంఘం ఇతర నిబంధనలు పాటించకుండా డబ్బు రవాణా చేస్తుండగా సైబరాబాద్ మేడ్చల్ టీమ్ మరియు శామీర్ పేట్, దుండిగల్ పోలీస్ స్టేషన్స్ సిబ్బంది తో కలిసి రూ. కింది 2 ప్రదేశాలలో 98,32,200/-. పట్టుకోవడం జరిగింది. వివరాలు 1) మేడ్చల్ టీమ్ - క్యాష్ లాజిస్టిక్స్ వాహనం 0549 - నగదు రూ.50,00,000/- శామీర్ పేట్ పోలీస్ లు కేస్ దర్యాప్తు చేస్తున్నారు 2) మేడ్చల్ టీమ్ - క్యాష్ లాజిస్టిక్స్ వాహనం 6991 - నగదు రూ. 48,32,200/- దుండీగల్ పోలీస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు




# బాధితులకు భరోసా కల్పిస్తాం డాక్టర్ గాయత్రీ దేవి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :జిల్లాలో మానసిక సమస్యలు ఉన్నవారు పరీక్షల్లో ఫెయిల్ అయి ఇబ్బంది పడుతున్న వారికి ధైర్యం చెప్పేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి శుక్రవారం తెలిపారు. మానసికంగా ఇబ్బంది పడే వారి కోసం టోల్ ఫ్రీ నెంబర్ను కూడా యాడ్ చేశామని ఆమె తెలిపారు టోల్ ఫ్రీ నెంబకు14416 ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలనిచేసుకోవాలని చెప్పారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినీ చేసుకోవాలని ఆమె కోరారు.

# కారు గుర్తుకు ఓటేద్దాం - బీ ఆర్ ఎస్ పార్టీని గెలిపిద్దాం :- కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ

### మేడ్చల్ మున్సిపాలిటీలో గులాబీ దూకుడు



మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: ప్రచారంలో దూసుకుపోతున్న రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరిలో పార్లమెంటు మేడ్చల్ మున్సిపాలిటీలో జోరుగా ప్రచారం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి మద్దతుగా మేడ్చల్ నియోజకవర్గ కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలో బీ ఆర్ ఎస్ పార్టీ గెలుపుకై గడప గడపకు ప్రచారం నిర్వహించిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్ మళ్ళీ కేసీఆరే కావాలంటున్న సబ్బండ వర్గాలు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కి అడుగడుగునా జనాదరణ తలకిందులవుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అంచనాలు మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించడము జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వదించి పంపించిన మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరాము. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా తెలంగాణ వాదం పార్లమెంటులో గట్టిగా వినిపించాలన్న ప్రజల తరపున పోరాడే ప్రజల అభివృద్ధి కోసం పని చేసే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని గడపగడపకు ప్రచారం లొ అడగడము జరిగింది,బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజలందరి అభ్యున్నతికి కృషిచేసి ప్రజల్లో ఆనందాన్ని నింపారు,కాంగ్రెస్ మాటలు నమ్మే ప్రసక్తే లేదని కచ్చితంగా కారు గుర్తుపై ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపియ్యమని కోరిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ, బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శానాల విష్ణుచారి, బీ ఆర్ ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్, కౌడే శ్రీశైలం కురుమ, లవంగు శైలేందర్ వంజరి, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్ చారి,రఘు,ఉద్దెమర్రి రాజు ముదిరాజ్,అత్వెల్లి బాబు గౌడ్, నాచారం బాల మల్లేష్ యాదవ్,రఘు,చింటు,నాగరాజు వంజరి,ధృవరాజ్ ముదిరాజ్ మనీష్ రెడ్డి రవి ,అఖిల్ , సాయి చింటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉద్యమకారులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# సంగారెడ్డి పోస్టల్ బ్యాలెట్ లకు ఐదు పోలింగ్ కేంద్రాలు ఇవే



సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగుల కోసం జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఐదు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం తెలిపారు. సంగారెడ్డి లోని బాలికల జూనియర్ కళాశాల, పటాన్చెరులో శ్రీ శక్తి భవనం, జహీరాబాద్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జోగిపేటలో ఆర్డీవో కార్యాలయం, నారాయణఖేడ్ లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పోలిక్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

# చామల కిరణ్ రెడ్డి గెలుపు కై ముమ్మర ప్రచారం

రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : భువనగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశలా మేరకు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ యని కాలనీలో గడపగడపకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలకు ఐదు గ్యారెంటీలు ఇవ్వడం జరిగిందన్నారు.రైతులందరికీ ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయడం జరుగుతుందని ,కొమ్మాయిగూడం గ్రామంలో భారీ మెజార్టీవ్వాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు రాయిని రమేష్, యసిసెల్ మండలాధ్యక్షులు గురుకుశివ, మాజీ ఉపసర్పంచ్ అమృత లక్ష్మణ్, వార్డ్ సభ్యులు గొలుసుల ప్రసాద్, మోటే రమేష్, కేశవదాస్, ఉదయ్, మోట మహేష్, బండ లింగస్వామి, ఎండి అజార్, మేడి ధృవకుమార్, కొమ్ము శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యుని వేడికి తాళలేక పోతున్న మానవాళి 45 డిగ్రీల ఉష్ణోగ్రత



కూసుమంచి వాస్తవ తెలంగాణ : బండ్లు బయట జనాలు లోపట భానుడి భగ భగతో అల్లాడుతున్న జనం ఈరోజు కూసుమంచి సెంటర్లో ఉదయం పదకొండుగంటలకు కనిపించిన దృశ్యం కూసుమంచి సెంటర్ వ్యాపారస్తులకు హృదయ పూర్వక మనవి మండలంలోని వివిధ గ్రామాల నుండి పనులనిమిత్తం వచ్చే వారు కాసేపు సేద తీరడానికి మన షాపులముందు టూవీలర్లను ఆపి నీడకోసం కూర్చునే వీలుంటుంది వారియందు మానవత్వంతో కాసేపు సేదతీరనీయండి.వీలైతే కొన్ని మంచినీరు ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చండి ఇదే. మానవత్వానికి మొదటి మెట్టు

# జిల్లాలో ప్రారంభమైన హోమ్ ఓటింగ్...






నెల్లూరు/కోవూరు, మే 3 :(వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 85 సంవత్సరములు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించే ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం జిల్లా పరిధిలోని కావలి, కందుకూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, ఉదయగిరి, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియ మొదలైంది. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో అనారోగ్యంతో మంచంపై వున్న ఓ వృద్ధుడి ఇంటి వద్దకు వెళ్లి ఓటు సేకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, రెవెన్యూ అధికారుల సమక్షంలో ఓటు సేకరించారు. కావలిలో ఆర్డీవో శీనా నాయక్, కందుకూరులో సబ్ కలెక్టర్ విద్యాధరి సమక్షంలో ఓటు హక్కు సేకరించారు. జిల్లాలో ఇంటి వద్దనే ఓటు వేసేందుకు అంగీకరించిన మొత్తం 1712 మంది వికలాంగులు, వయోవృద్ధుల నుంచి ఈ ఓట్లు సేకరించనున్నారు. ఈనెల 5వ తేదీ వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుంది.

# ఉదయగిరిలో వైఎస్ఆర్సిపి నాయకులు భలే జోరుగా ఇంటింటి ప్రచారం



## ఎండను కూడా లెక్క చేయని వైఎస్ఆర్ సీపీ నాయకులు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఉదయగిరి టౌన్ లో కరీమా వీధి, కోళ్ల వీధి , చిన్న మసీదు, ఏరియాలోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి, ఎంపీ అభ్యర్థి శ్రీవిజయసాయి రెడ్డికి ఫ్యాన్ గుర్తు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉదయగిరి ఉప సర్పంచ్ ముర్తుజ హుస్సేన్, వర్క్ బోర్డ్ డైరెక్టర్ గడాల్చి యస్ దాని, మండల కో ఆప్షన్ నెంబర్ సుభాని, వార్డ్ నెంబర్ ఉప్పుటూరి శీను, జబ్బా ఎస్ దాని, జెబి, నాసర్,అశ్వక్, దాదా భాయ్, రవణ, బాజీ మేస్త్రి, దస్తగిరి, ప్రసాద , రామయ్య,మస్తాన్, కలీం ,జిలాన్, బాబు, అమాస, రజాఆలి ఎస్సీ నాయకులు పెంచలయ్య వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ తీర్థం పుచ్చుకున్న కల్లూరి





సీతారామపురం, మే 3. వాస్తవ తెలంగాణ: సీతారామపురం మాజీ ఎంపీపీ కల్లూరి జనార్దన్ రెడ్డి, బాలాయపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటరెడ్డిలు తన అనుచరుగనంతో శుక్రవారం దత్తలూరులోని వైసిపి కార్యాలయంలో సీతారామపురం మాజీ జెడ్పిటిసి దుగ్గి రెడ్డి గురువారెడ్డి, ఉదయగిరి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిసి. అల్లూరు రాజుల ఆధ్వర్యంలో ఉదయగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.మేకపాటి రాజగోపాల్ రెడ్డి కల్లూరి జనార్దన్ రెడ్డి, కల్లూరు వెంకటరెడ్డికి పార్టీ కండువాలు తప్పి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. టిడిపిని వీడి వైసీపీలోకి రావడం సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందని రాబోయే ఎన్నికలలో జగనన్నకు తోడుగా మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడానికి వైసీపీ ఎంపీ అభ్యర్థి వేణుబాక విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే మేకపాటి రాజగోపాల్ రెడ్డి లకు అత్యధిక మెజార్టీ వచ్చేలా పనిచేస్తామని తెలిపారు. కల్లూరి జనార్దన్ రెడ్డి సుమారు 150 మంది అనుచరగణంతో తిరిగి వైసీపీలో చేరడంతో సీతారామపురం మండలంలో వైసిపి మరింత బలోపేతమై, పుంజుకుందని మండల నాయకులు తెలిపారు.

# మాజీ మండల ఉపాధ్యక్షులు వైసిపి లోనే



సీతారామపురం, మే 3. వాస్తవ తెలంగాణ: మాజీ సొసైటీ అధ్యక్షుడు, మాజీ మండల ఉపాధ్యక్షుడైన రామిశెట్టి తిరుపతయ్య ఎట్టకేలకు తిరిగి వైఎస్ఆర్సిపిలో చేరారు. మండలంలో కాపు సామాజిక వర్గంలో బలమైన నాయకుడుగా గుర్తింపు పొందిన రామిశెట్టి తిరుపతయ్య కొన్ని అనివార్య కారణాల రీత్యా గత కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటూ కేవలం తన ఎా ్య ఎా ంా ని ేక వరివింతమయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సీతారామపురం మాజీ జడ్పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరు రాజుల ఆధ్వర్యంలో నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి సమక్షంలో రామిశెట్టి తిరుపతయ్య తన అనుచర గణంతో కలిసి వైఎస్ఆర్సిపిలో చేరారు. వారందరికీ విజయ సాయి రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే తిరుపతయ్యకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా రామిశెట్టి మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి మండల నాయకత్వంతో కలిసి పనిచేస్తామన్నారు. అనంతరం విజయసాయిరెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.





# కేసీఆర్ అంటే నమ్మకం, బీఆర్ఎస్ అంటే అభివృద్ధి, సంక్షేమం....





## పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గడప గడపకు బీఆర్ఎస్ కార్యక్రమం....

పీర్జాదిగూడ – వాస్తవ తెలంగాణ : మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా 14వ డివిజన్ అధ్యక్షులు జావీద్ ఖాన్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్, వివేకానంద నగర్, వినాయక నగర్లో నిర్వహించిన గడప గడపకు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల తో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత 420 హామీలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అక్కల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి ఎంపీ ఎన్నికల్లో 'భారత సుదర్శన్' కు మద్ధతు



మేడ్చల్ జిల్లా –వాస్తవ తెలంగాణ : 'మల్కాజిగిరి పార్లమెంట్' ఎన్నికల్లో మద్ధతు ఇవ్వాలని కోరుతూ "పూజ్య బిక్కు సద్ధారకిత గారికి" స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న 'భారత సుదర్శన్' మద్ధతు లేఖను అందజేశారు. ఈ సందర్భంగా 'పూజ్య బిక్కు సద్ధారకిత గారు' మాట్లాడుతూ.. సామాన్యులకు కూడా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప మహనీయుడన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైనదని, దానిని సామాన్యులకు వేసి గెలిపించడం ద్వారా సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరిసి ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు. "భారత సుదర్శన్" ఒక సామాన్యుడిగా 'మల్కాజిగిరి పార్లమెంట్' ఎన్నికల్లో పోటీ చేయడం మంచి పరిణామమని, అతనికి మద్ధతు తెలిపి గెలిపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. పేద, మధ్య తరగతి, బడుగు బలహీనవర్గాల ప్రజల ఆకాంక్షను నెరవేరాలంటే, మల్కాజిగిరిలో నిజమైన అభివృద్ధి జరగాలంటే సామాన్యుల ప్రతినిధిగా ఎన్నికల్లో నిలబడ్డ 'భారత సుదర్శన్' యొక్క 'గాజులు (%ధీుఅస్త్రశ్రీవం%)' గుర్తుపై వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా తనకు మద్ధతు తెలిపిన పూజ్య బిక్కు సద్ధారకిత గారికి భారత సుదర్శన్ ధన్యవాదాలు తెలిపారు.

# మెదక్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డికి మద్దతుగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు శుక్రవారం సంగారెడ్డి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చక్రపాణి ఆధ్వర్యంలో ఉపాధ్యామి కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ కరపత్రాన్ని అందించి కారు గుర్తుకు ఓటు వేయాలని వారి అభ్యర్థించారు రూపాయలతో గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. బీరస్ పార్టీలో రైతుబంధు దళిత బంధు వితంతుల పెన్షన్లు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి ఇలాంటి ఎన్నో కరమైన రైతులకు సబ్సిడీలో అందించారని చక్రపాణి ఆధ్వర్యంలో తెలిపారు.

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.Štate 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850